

నేటి దినపత్రిక

# సూర్య

గురువారం
4 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# సామాజిక భద్రతకు మరింత భరోసా

**రూ.3 వేలకు పెంచిన 'వైఎస్సార్ పెన్షన్ కానుక' - పెన్షన్ పంపిణీలో కలెక్టర్, జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ**





ఒంగోలు, మేజర్‌న్యూస్: 'వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక' ద్వారా ఎనిమిది రకాల పెన్షన్ లబ్ధిదారులకు జనవరి ఒకటి నుండి పెంచిన నగదుతో కలిపి మూడు వేల రూపాయల పెన్షన్‌ను అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. 'వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక' పథకంలో భాగంగా పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తున్న సందర్భంగా బుధవారం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ గ్రౌండ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి అనుబంధంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగరపాలకసంస్థ మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు వారు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమాన్ని సచివాలయాల స్థాయిలో పెన్షనారులందరూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారన్నారు. జిల్లాలో 18 రకాల పెన్షన్‌దారులు ఉన్నారని, ప్రధానంగా ఎనిమిది రకాల పెన్షనారులకు పెంచిన పెన్షనన్ను అందిస్తున్నట్లు చెప్పారు. అందులో వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, సాంప్రదాయ చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. వీరందరికీ వాలంటీర్ల ద్వారా ఈ పెన్షన్ను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి రూ.2,250లతో మొదలు పెట్టి విడతల వారీగా రూ.3 వేలకు ఈ పెన్షనన్ను పెంచడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 2024 జనవరి నెల నుంచి ఎనిమిది రకాల పెన్షన్దారులు 2,47,638 మందికి పెంచిన నగదుతో కలిపి రూ.74.29 కోట్ల నగదును పంపిణీ చేశామన్నారు. డిసెంబరు 2023 సంవత్సరంలో మంజూరు చేసిన కొత్త పెన్షన్లు మిగతా 3లో



## స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన

ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికలలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాన్ని పరిశీలించడానికి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ మలిక గర్గ్ బుధవారం టంగుటూరు మండలం, వల్లూరు గ్రామలోని రైజ్ కళాశాలను తనిఖీ చేశారు. గత ఎన్నికలలో కూడా ఇక్కడ స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినందున ఈసారి కూడా వీటిని ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్, నిర్వాహకులతో ఆయా విషయాలపై కలెక్టర్, ఎస్పీ చర్చించారు. పోలింగ్ కేంద్రాల నుంచి ఇక్కడికి దూరం, ఈ.వి.ఎం.ల తరలింపునకు ఉన్న రవాణా మార్గం, ఈ ప్రాంగణంలోకి ప్రవేశం, భద్రత, తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉందన్నారు. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ మిగతా 3లో

# తెదేపాకు పూర్వ వైభవమే లక్ష్యం

**రాష్ట్ర భవిష్యత్తును కాలరాసిన ఏకైక సీఎం జగన్‌రెడ్డి**

**పూనూరులో అట్టహాసంగా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవలో ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును వైసీపీ ప్రభుత్వం కాల రాసిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. బుధవారం రాత్రి పూనూరులో తెలుగు దేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రజల హర్షద్వానాల మధ్య అట్టహాసంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటే వైసిపి పాలనలో అక్రమ సంపాదన ధ్యేయంగా అరాచకాలు దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డా రు. కోటి ఆశలతో ప్రజలు జగన్మోహన్‌రెడ్డి అధికారం ఇస్తే అక్రమ సంపాదన కోసం వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఇసుక మద్యం బియ్యం దోపిడీ మొదలుకొని మద్యం బియ్యం దోపిడీ మొదలుకొని ఖనిజ సంపాదన దోచుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు. బాధ్యత లేకుండా డబ్బు సంపాదిని ధ్యేయంగా పాలన సాగిస్తూ ప్రజలను దోచుకు తింటున్నారన్నారు. జగన్ వ్యక్తిగత స్వార్థమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఈ ప్రభుత్వానికి చివరి రోజులే అన్నారు. తెలుగుదేశం పాలనలో రైతులకు స్వర్ణ యుగంలా మిగతా 3లో

**పేరు గొప్ప - ఊరు దిబ్బగా**

# పథకాలపై జగన్ ప్రచారం

**సింగరకొండపాలెం, మణికేశ్వరం గ్రామ నేతలతో ఎమ్మెల్యే గొట్టిపాటి**

అద్దంకి, మేజర్‌న్యూస్: పథకాలపై ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న ప్రచారం పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా ఉందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంపాలిలోని క్యాంపు కార్యాల యంలో మణికేశ్వరం సింగరకొండపాలెం గ్రామ నేతలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం విడివిడిగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార పార్టీ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో తెదేపా ఓటర్ పేజీ నేస్తం పేరుతో 60 మంది ఓటర్లకు ఒకరిని సెక్షన్ ఇన్‌ఛార్జిలుగా ఆరుగురు ప్రతి నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ క్రియాశీలకంగా పనిచేసే నాయకులు కార్యకర్తలను ఓటర్ పేజీ నేస్తంగా 23 మంది ఎంపిక అభినందనీయమని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతే రాజు అని ముఖ్యమంత్రి అయ్యాక రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే రెండో స్థానంలో ఉంచాడని విమర్శించారు. ఎన్నికలకు ముందు జగన్ చెప్పిన మాయ మాటల్ని ప్రజలు నమ్మారని అయితే అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు పరచలేదన్నారు. జగన్ మాటలు నమ్మి మోసపోయిన రైతులకు చివరకు చావులే దిక్కయ్యాయని అన్నారు.

**ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన జగన్‌రెడ్డి**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేస్తానని చెప్పాడని కానీ ఆచరణలో మాత్రం చూపడం లేదన్నారు. వెయ్యి రూపాయలు దాటిన అన్ని వైద్యసేవలు మిగతా 3లో

## అంగన్‌వాడీలకు అండగా ఉంటా: దామచర్ల



12 లో...



7 లో...

## 5న కనిగిరికి రా.. కదిలిరా..: దామచర్ల పిలుపు

## దివ్య జనని శ్రీ శారదా దేవి 171 వ జయంతి వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: దివ్య జనని శ్రీ శారదా మాత తన జీవితంలో అనంతమైన ఓర్పు సహనాన్ని చూపారని శ్రీ రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి నటరాజన్ తెలిపారు.దివ్య జనని శ్రీ శారదా దేవి 171 వ జయంతి పురస్కరించుకుని బుధవారం స్థానిక రామకృష్ణ సేవా సమితి లో ఉదయం 9 గంటలకు సంకీర్తనా,తిథి పూజ, సాయంత్రం భక్తులచే 171 దీపాలతో అర్చన నిర్వహించారు.నటరాజన్ మాట్లాడుతూ భారతదేశ జాతీయ ఆదర్శాలైన త్యాగం, సేవ మాతృత్వానికి ప్రతీకగా దివ్య జనని శారదా దేవి నిలిచారు.నీకు మనశ్శాంతి కావాలంటే,ఇతరుల తప్పులను ఎంచకు.దానికి బదులు నీలోని తప్పులను ఎంచుకో. ఈ ప్రపంచం నీదిగా భావించటం నేర్చుకో.నీకు ఆన్యూ లెవ్వరు లేరు.సర్వ ప్రపంచం నీదే అని బోధించారు.అనంతరం ప్రసాద వినియోగం జరిగింది.ఈ కార్యక్రమంలో సురేష్, నరేష్,సమితి కార్యకర్తలు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యోదయంతోనే ఇంటి వద్దకే పెన్షన్



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వాలంటీర్ల ద్వారా అవ్వ,తాతలకు సూర్యోదయానికి ముందే ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు తెలియజేశారు,పెన్షన్ పెంపు ద్వారా రూ 3వే లు పెన్షన్ అందించే కార్యక్రమాన్ని బుధవారం మండలప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ,గత ప్రభుత్వ ఆయాయంలో పెన్షన్ల కోసం రోజుల తరబడి కార్యాలయాలు చుట్టూ,పెన్షన్ కోసం జన్మభూమి కమిటీల చుట్టూతిరిగే వారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసు కున్నట్టు గుర్తు చేశారు.ఇటువంటి సంక్షేమ ఫలాలు అం దిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తెచ్చే విధంగా జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలన్నారు,ఈ సందర్భంగా కొత్త పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలోఎంపీపీ యల్లమాటి మోహనరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లింత ఏడుకొండలు, ఇన్చార్జ్ ఎంపీడీవో అనురాధ, వైస్ ఎంపీపీ షేక్ బాజీ, వైసిపి నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దల ప్రభుత్వం కాదు మాది పేదల ప్రభుత్వం: కోన రఘుపతి

బాపట్ల, మేజర్‌న్యూస్: వృద్ధాప్యంలో ఉన్న పేదలకు పెద్ద కొడుకు జగన్మోహన్ రెడ్డి, ఎన్నికల మేనిఫెస్టోని భగవద్గీత, ఖురాన్, బైబుల్ గా భావించి 99% ఇచ్చిన హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పెద్దల ప్రభుత్వం కాదని అన్నారు కోన రఘుపతి. నిరుపేద కుటుంబాలు, అవ్వాతాతలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా. పెరిగిన వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కాకినాడ నుంచి బుధవారం ప్రారంభించగా జిల్లాలోని ప్రజలంతా తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. వైఎస్ఆర్ పింఛన్ కానుక కింద




రూ.2,750లు నుంచి రూ.3,000లకు పెరిగిన పింఛన్ నగదు పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కలిసి స్థానిక కలెక్టరేట్లో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాల పత్రికలు, గోడపత్రాలను ఆవిష్కరించారు.అర్హులైన వారందరికీ వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2,37,129 మందికి పెరిగిన పింఛన్ పంపిణీ చేస్తున్నామన్నారు. వీరి కోసం ప్రతినెల రూ.70.00కోట్ల నిధులు జిల్లాకు విడుదల అవుతాయన్నారు. ఇందులోనే 3,437 మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. నిరాదరణకు గురైన వారిని ఆదుకోవడానికి పింఛన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందన్నారు. నిరుపేదల ప్రభుత్వమే మనదని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వెనుకాడ లేదన్నారు. క్రమం తప్పకుండా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి బి అర్జున్ రావు, పీడీగా నూతన బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ కృష్ణ, డి ఆర్ డి ఏ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుడు హృదయ రాజుకు నివాళులు అర్పించిన తాండ్ర

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మల్లికార్జున బృందావన కాలనీ కి చెందిన సీనియర్ మాజీ సైనికులు ఆరుమల్ల హృదయ రాజు బుధవారం తెల్లవారు జామున ఆకస్మికంగా మృతి చెందటం భాదాకరమని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు విచారం వ్యక్తం చేశారు. బాపట్ల యూనియన్ మాజీ సైనికులతో కలిసి మరణించిన హృదయ రాజు పార్ధివ దేహం పై మువ్వన్నెల జాతీయ జెండాను కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసీ, ఏ విషయం లోనైనా మాజీ సైనికుల యూనియన్ అండగా ఉంటుంది అని తెలియ జేశారు. మాజీ సైనికుడు హృదయరాజు అమర్ రహే అంటూ జోహార్లు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ అల్లావుద్దీన్, బాపట్ల



యూనియన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, జెట్టి జోసెఫ్, కృష్ణా రావు, భక్కా రామకృష్ణా రెడ్డి, స్టేట్ బ్యాంక్ శ్రీనివాసరావు, డి వెంకటేశ్వర్లు, రుఖమధ రావు, గేరా చార్లెస్, అబ్రహం, ప్రసాద్, పోతురాజు రెడ్డి, పసుపులేటి ప్రసాద్, వసంత రావు, మహిళా సభ్యులు మాధవి లత, అక్కల తిరుపతమ్మ, ఆడే రాఘవా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు పోయిన 30 వేలతో కోనను గెలిపిస్తాం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైసిపి పార్టీ నుంచి ఎవ్వరు పోయిన 30 వేల ఓట్లతో శాసనసభ్యులుగా కోన రఘుపతిని మంల గెలిపిస్తామని వైసిపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అట్ల నాగేశ్వరరెడ్డి అన్నారు. కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వ రరెడ్డి మాట్లాడుతూ ఒక పార్టీలో గెలిచి మరో పార్టీకి వెళ్ళేటప్పుడు రాజీనామా చేసి వెళ్లాలన్నారు.కర్లపాలెం మండలంలో వైసీపీ పార్టీ తరుపున గెలిచి తెలుగుదేశం పార్టీ లోకి వెళ్లడం జడ్పీటీసీ సభ్యులకు ఆనవాయితీగా వస్తుందని అలా జరగడం వల్లనే మరల కోన రఘుపతి గెలుస్తారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీ పీ పార్టీ మండల అధ్యక్షులు యల్ల వుల ఏడుకొండలు ,మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి ,పి.సుబ్బా రావు,అక్కల శ్రీనివాస రెడ్డి ,యల్లవుల నాని ,నక్కా లలిత కుమారి ,అమీర్ బేగ్ ,అసిఫ్ ఆలీ ,బాష ,అయ్యప్పరెడ్డి ,చీరాల సత్యనారాయణ రెడ్డి ,తాతపూడి మనోహర్ ,సమ్మెట వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ఏ గూటి పక్షులు ఆ గూటికే చేరాలి: గంటా అంజిబాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్లిన వారి అందరినీ తిరిగి పార్టీ లోకి ఆహ్వానించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నూతనంగా పార్టీలోకి వచ్చిన జోగి సురేష్ బాబు,జోగి విట్స్ని పాల్,బోరుగడ్డ జార్జి పాల్,యస్ కే అక్బర్ భాషా,దాసరి నాగబాబు, కే నవీన్ లకు జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు,పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా గంటా మాట్లాడుతూ మత,కుల,అవినీతి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేస్తూ రాష్ట్రములో అరాచనను సృష్టిస్తుందని అన్నారు.అలాగే మోడీ రాముడిని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని భయంతో మతం రంగు లు పులుముతున్నారన్నారు.బాపట్ల జిల్లా లో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు ప్రారంభం అయ్యాయని గంటా అంజిబాబు తెలి



పారు.అలాగే వై యస్ షర్మిలా కాంగ్రెస్ పార్టీ లో చేరడం శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్ర మం లో మండల పార్టీ అధ్యక్షుడు పల్లపట్ల శంకర్ రెడ్డి ,సీనియర్ నేత చింతా బాబురావు, దండు రేణుకా,యస్ వి అర్ కుమార్,బక్క రోశయ్య , శీలం సాగర్,భాగ్యలక్ష్మి, కోనా జయ శాంతి,యస్ కే నన్నీ,హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అంచనాలను తారుమారు చేసి, సీఎం ఇంటి ముట్టడికి పిలుపు నిచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు

బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలు పరిష్కారం కోరు తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన అంగన్వాడీలు. కలక్టర్ రావాల్సిందే అంటూ మధ్యాహ్నం 3.00గంటల వరకు బైఠాయించారు.బాపట్ల డిఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు ఆర్డీవో జి.రవీంద్ర ని తీసుకొచ్చి సమస్యలను పైకి పంపిస్తామని హామీ అనంతరం ధర్నా విరమించటం జరిగింది.ధర్నాలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే.ధనలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడిలా సమస్యల పట్ల రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది, సమ స్యల పరిష్కారం చేయకపోతే ఈ ప్రభుత్వాన్ని అంగ న్వాడీలు ఇంటి దోవ పట్టిస్తారని హెచ్చరిం చింది,ప్ర భుత్వం సమ్మెను నీరు కార్చాలని చర్చల పేరుతో కాలయాపన చేస్తుంది, సమస్యలు పరిష్కారం చేశామని ఉపసంఘం పేరుతో ప్రకటనలిస్తు,ప్రజల్లో అంగన్వా డీలను తప్పుగా చిత్రీక





రించే ప్రయత్నం చేస్తుంది. నాలుగున్నర సంవత్సరాల పాటు అబద్ధాలు చెప్పిన మంత్రులు కనీసం ఈ మూడు నెలలైనా నిజాలు చెప్పి ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు,జిల్లాలో కలెక్టర్లు ఐదో తారీకు లోపు విధుల్లో చేరకపోతే తొలగిస్తామం టూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. సమ్మెపై నిర్బంధాన్ని ప్రయోగించాలని తాటాకు బెదిరింపులు చెస్తే అంగన్వాడీలు బెదరరాని అన్నారు, రాష్ట్రప్రభు త్వం అంగన్వాడి సమస్యలను తొందరలో పరిష్కారం చేయకపోతే 5 తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధి కంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కలెక్టర్లు మంత్రులు మా సమస్యలను పరిష్కరిం చలేరని ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తే మా సమ స్య పరిష్కార మార్గం దొరుకుతుందని అన్నారు.ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రేఖ ఎలిజిబెత్,జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీలు మాట్లాడుతూ సమ్మెచేస్తున్న అంగనవాడీల పట్ల మంత్రివర్గ ఉప సంఘం అబద్ధ ప్రచారాన్ని చేయడానికి ఖండి స్తున్నాం, అంగనవాడీల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు,ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల పరిధిలో ఉన్న అంగన్వాడిని వర్కర్స్ అండ్ హెల్పర్స్ సుమరు 3000మంది పాల్గొన్నారు. సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్,జిల్లా ప్రధా నకార్యదర్శి సిహెచ్.మజుందార్ ,జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య,కే.వసంతరావు ప్రజాసంఘాల నాయకులు కె .శరత్, తిరుమలరెడ్డి, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు

## డివైఎఫ్ఐ నాయకులు అరెస్టు అన్యాయం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటిని ముట్టడించిన డివైఎఫ్ఐ నాయకులునీ పోలీసులు అరెస్టు చేయటం అన్యాయమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య అన్నారు. దర్శిలోనీ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అరెస్టులను ఖండిస్తూ నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలలో కొన్ని లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని విడుదల చేయకుండా నిరుద్యోగులు, డివైఎఫ్ఐ నాయకులు చేస్తున్న కార్యక్రమాలను అడ్డుకొని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేయించడం దుర్మార్గమని దీనిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే విడుదల చేయాలని మెగా డీఎస్సీ అని ప్రకటించి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని లేకపోతే భవిష్యత్తులో నిరుద్యోగులు, డివైఎఫ్ఐ నాయకులు ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆర్‌జెసి పాల్, మండల నాయకులు కే.వెంకట్రావు, కళ్యాణ్, వెంకీ, సురేంద్ర పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### – ఈదా సమక్షంలో పలువురు కాంగ్రెస్ తీర్ధం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి సమక్షంలో బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కొవ్వూరి శివానంద రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మైలా దిలీప్, కాయకాకుల శ్రీనివాసులు, చల్ల మహేష్ బాబులు తీర్ధం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నామని శివానందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఎస్‌కె రసూల్, ప్రధానకార్యదర్శి సుదర్శి రవి, జిల్లా ఐఎన్‌టియుసీ చైర్మన్ ఉంగరాల శ్రీను, పఠాన్ కరీముల్లా ఖాన్ తదితరులు పాల్గిన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మన దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ సయ్యద్ జిలాని బాషా అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆమె జీవిత చరిత్రను, మహిళా పురోగతికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సావిత్రి భాయి పూలే వేషధారణలో వచ్చిన విద్యార్థినులు వర్షా, ఆకాంక్షలను ప్రిన్సిపల్, అధ్యాపకులు ఆశీర్వదించి, బహుమతులు అందజేశారు. మహిళా అధ్యాపకులను ప్రిన్సిపాల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన పింఛన్లు పంపిణీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరు సచివాలయం 3 లో నూతనంగా పింఛన్లు అందుకుంటున్న వారికి సచివాలయం 3 కన్వీనర్ సోమేపల్లి మురళీకృష్ణ చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. అవ్వ తాతలకు జగనన్న ఇచ్చే వృద్ధాప్య పింఛను వారికి బాసటగా నిలుస్తుందని మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వాలంటరీ పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయించుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: రిటైర్డ్ ఉద్యోగులు దర్శి సబ్ ట్రెజరిలో లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయించుకోవాలని రిటైర్డ్ ఉద్యోగులు సంఘము అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరెడ్డి కోరారు. ఈ నెల 4నుండి ఫిబ్రవరి నెల ఆఖరు వరకు నమోదు చేయించుకోవచ్చు అని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఫ్యామిలీ పెన్షనర్స్ సబ్ ట్రెజరి కార్యాలయంకు వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయించుకోవాలని కోరారు.

## అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మర్లపాడు గ్రామానికి చెందిన వీఆర్‌ఏ దేవరపల్లి కోటేశ్వరమ్మ(70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్లు డిటి శ్రీనాథ్ తెలిపారు. మృతి చెందిన కోటేశ్వరమ్మ భౌతికకాయానికి డిటి శ్రీనాథ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సామాజిక భద్రతకు మరింత భరోసా

**మొదటి పేజీ తరువాయి** 3,731 మందికి కూడా రూ.1.12 కోట్లు పంపిణీ చేశామన్నారు. అన్ని రకాల పెన్షన్‌దారులు కలిపి మొత్తం 2,97,415 మంది ఉన్నారని, జనవరి 2024లో వారికి రూ.88.98 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ పంపిణీ కార్యక్రమం ఈ నెల 8 వరకు జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. జడ్పీ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ను రెండు వేల రూపాయల నుంచి విడతల వారీగా మూడు వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ నగదు ద్వారా పెన్షనారులు ఒకరిపై ఆధారడకుండా బ్రతకడానికి ఉపయోగపడుతుందన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ పేదల అభివృద్ధి, సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. రూ.2000ల పెన్షన్ను రూ.3000 లకు పెంచడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెదేపాకు పూర్వ వైభవమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** మారిందని వైసీపీ పాలనలో రైతులకు సాగునీరు లేని దుస్థితి నెలకొంది అన్నారు. చంద్రబాబు పాలనలో ముందుచూపు ప్రణాళికతో కాలువలు పట్టిసీమ ద్వారా చివరి భూములకు సైతం సాగు నిరం అందించామని పేర్కొన్నారు. నేడు వైసిపి పాలనలో ప్రజలు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆరు నెలల్లో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి చివరి భూములకు సైతం అద్భుతంగా మీరు అందించామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచుతూ పేదల రక్తాన్ని పీల్చుతున్నారని... అక్రమ మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తున్నారన్నారు. వైసిపి పాలనలో నిత్యవసర వస్తువులతో పాటు ధరలన్నీ పెంచి బతుకు భారంగా మార్చారన్నారు. తొలుత విగ్నేశ్వర వేణుగోపాలస్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోయపాటి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షులు రంగయ్య చౌదరి, సీనియర్ నాయకులు రావిపాటి సీతయ్య, భత్తుల రాము,వీరపనేని వాసు, తల్లపునేని సుధాకర్, ఈదల అనిల్, బత్తుల కృష్ణవేణి , వంకాయలపాటి సుబ్బారావు, పావులూరి శివాజీ, నాగేశ్వరరావు, తారక రామారావు, సతీష్ ,నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పేరు గొప్ప - ఊరు దిబ్బగా పథకాలపై జగన్ ప్రచారం

**మొదటి పేజీ తరువాయి** పథకం పరిధిలోకి వస్తాయని కార్పొరేట్ ఆసుపత్రిలో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవలు అందుతాయని ఊదరగొట్టినా, జరిగిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎక్కడైనా పేదలకు సరైన వైద్యం అందుతుందా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ప్రతి సంవత్సరం పత్రికలకు ఇచ్చే ప్రకటనలోని సమాచారం అంతా అబద్ధాలు అసత్యాలేనని పథకాలపై జగన్ చేస్తున్న ప్రచారం పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పేదల కోసం 25 లక్షల ఇల్లు కడతానని ఏటా ఐదు లక్షల చొప్పున నిర్మిస్తానని చెప్పిన జగన్ రెడ్డి గడిచిన నాలుగున్నరేళ్లలో కేవలం 865 ఇల్లు మాత్రమే కట్టాడని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని, మద్యంపై వచ్చే ఆదాయాన్ని 25 ఏళ్ల తాకట్టు పెట్టి 25 వేల కోట్లు అప్పులు తెచ్చిన ముఖ్యమంత్రి మద్యాన్ని ఎలా నిషేధిస్తాడని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. ఈ సందర్భంగా వారి వెంట డి.ఆర్.ఓ. ఆర్.శ్రీలత, ఏఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామిరెడ్డి, ఎస్‌బి డిఎస్పీ మరియదాస్, తాలూకా సిఐ భక్తవత్సల రెడ్డి, సింగరాయకొండ సిఐ రంగనాథ్, ఒంగోలు తహశీల్దార్ మురళి, టంగుటూరు తహశీల్దార్ సంజీవరావు, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

## డిప్యూటీ సిఎంను కలిసిన బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని వారి నివాసంలో బుధవారం రాష్ట్ర మాలమహానాడు అద్యక్షులు బిల్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యల్నీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సత్వర న్యాయంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తుల వెంకట్రావు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఏపి విద్యుత్ సిఎండీ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

### జిల్లా ఎస్పీ మలికగర్గ్ పోలీసు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రణాళికబద్ధమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో బుధవారం ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో నమోదయ్యి ట్రైల్ నడుస్తున్న కేసుల స్థితిగతులు, జిల్లాలో గుర్తించిన అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ వివరాలు, లైసెన్సుడ్ తుపాకులు, గ్రామాలకు సంబంధించిన సమాచారం, చెక్ పోస్ట్, ఎన్ఫోర్స్మెంట్ చర్యలు మరియు ఇతర అంశాలను సమీక్షించి పలు సూచనలు తెలియచేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మలిక గర్గ్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికబద్ధముగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, డిఎస్‌బి డిఎస్పీ బి.మరియాదాసు, డిఎస్పీలు నారాయణ స్వామి రెడ్డి, రామరాజు, అశోక్ వర్ధన్, వీర రాఘవరెడ్డి, సిహెచ్. శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, ఐసీసీఆర్ సిఐ దుర్గా ప్రసాద్, డిసీఆర్‌బి సిఐ భీమా నాయక్, సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జీవితం సమాజానికి ఆదర్శనీయమని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సావిత్రీ భాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రామ్ నగర్ విద్యుత్ కార్యాలయం వద్ద ఉన్న ఆమె విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఆ రోజులలో అమె మొదటి మహిళా అధ్యాపకురాలు అని, ఆమె భర్త జ్యోతీరావు పూలే గారే అమెకు గురువు అని వివరించారు. వితంతువులు, స్త్రీలను, అనాధ బాల, బాలికలను ఆదరించి, వారికి విద్యా బుద్ధులు నేర్పించిన చదువుల తల్లి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగెం శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శివాజీ యాదవ్, బిజెపి రెండవ మండల అధ్యక్షులు ఏ. సంజీవ కుమార్ యాదవ్, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ పి. తిరుమలరావు, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ. రాంబాబు, మీడియా సెల్ కన్వీనర్ కిలారు రవి యాదవ్, నన్నిపోగు సుబ్బారావు, కె. శుభాని, కె.సంజీవరావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిడిడి దివాకర్ జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిస్ (ఎస్.టి.బి.సి) చైర్మన్ జిడిడి. దివాకర్ జన్మదిన వేడుకలను ఏబీఎం. విద్యా సంస్థల కరస్పాండెంట్ గారపాటి పుష్పరాజు, కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పరాజు మాట్లాడుతూ సేవాభావంతో గత 145 సంవత్సరాల క్రిందట ఒంగోలు పట్టణంలో ఏర్పాటు చేయబడిన విద్యాబాండగారం అయిన ఏబీఎం విద్యాసంస్థలకు చైర్మన్ అయిన దివాకర్ పుట్టిన రోజు చిన్నారుల మధ్య జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. ఏబీఎం. విద్యాసంస్థల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ సిబ్బంది మొదటిగా చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్. కిరణ్ కుమార్, జివిఎల్. నరసింహారావు,పివి. రమణారెడ్డి, టీ. మాధవ్, సీహెచ్.కృష్ణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భవన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని గుంటూరు రోడ్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతదే తొలి ఉపాధ్యారాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. సావిత్రిబాయి జీవితం మహిళా సమాజానికి ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే కి ఉమ్మడిగా నివాళులర్పించిన జనసేన టిడిపి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నందు తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, స్ఫూర్తిప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి స్మృతికి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ, బాపట్ల జనసేన పార్టీ కార్యాలయ కార్యదర్శి కొట్ర మణికంత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శారదా దేవి జన్మది వేడుకలు



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో మంతెన సత్యనారాయణరాజు గారి ఆర్థిక సౌజన్యంతో శ్రీ శారదా దేవి 172 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శారదమ్మ అమ్మవారికి అష్టోత్తర శతనామ పూజలు ,పిల్లలచే భరత నాట్యం ,శారదా మాతృ మండలిచే కోలాటం అనంతరం అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించారు .సాయంత్రం 100 మంది వృద్ధులకు తసీల్దార్ కేశవ నారాయణ చేతుల మీదుగా చీరెలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు ,వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు ,పెనుమెత్స బాపి రాజు ,పార్వతమ్మ ,కాకర్లపూడి రమనరాజు ,బుర్ల బుల్లియ్య ,తుమ్మల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నగరం కళాశాల అభివృద్ధికి పాటుపడిన రాజేశ్వరి మరణం తీరనిది



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల వ్యవస్థాపకులు, శాశ్వత ప్రెసిడెంట్ ప్రముఖ పారిశ్రామికవేత్త రాజేశ్వరి రామకృష్ణన్ మరణం తీరని లోటని, పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి చేయటం లో ఎంతో ప్రతిభ చూపారని, అంతకు మించి ఈ కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని పలువురు వక్తలు శ్రద్ధాంజలి ఘటించారు. బుధవారం కళాశాలలో సంతాప దినాల్లో భాగంగా ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రాజేశ్వరి రామకృష్ణన్ కళాశాల స్థాపించటంలో వారి పాత్ర ప్రముఖమని, కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తొలుత రాజేశ్వరి రామ కృష్ణన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, వల్లభనేని విష్ణువర్ధనరావు, సిబ్బంది వెలగపూడి శివసుబ్రహ్మణ్యేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు రాజేశ్వరికి శ్రద్ధాంజలి ఘటించారు.

# పేద ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం ధ్యేయం



మార్టూరు, మేజర్‌న్యూస్: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మండల వెలుగు సమైక్య కార్యాలయంలో నూతనంగా మండలంలో మంజూరైన పించన్‌ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమంచి కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 525 మంది నూతన పింఛన్ లబ్ధిదారులకు రూ.3వేలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి జన హృదయ నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రూ.50 నుంచి రూ.3వేలు వరకు పెన్షన్ అందించిన ఘనత వైయస్ఆర్ ప్రభుత్వమే అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో రూ.200లు ఇవ్వడం జరిగింది అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డినీ ముఖ్యమంత్రిగా చూడాలి అనుకుంటే, సంక్షేమం కొన సాగాలి అంటే ఎన్నికల్లో మీ అమూల్య మైన ఓటుతో ఆమోదం తెలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకా శం జిల్లా చుండి సుజ్ఞానమ్మ, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మార్టూరు ఎంపీడీవో నితిన్, వైసీపీ నాయకులు వక్ఫ్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి, సెక్రెటరీ తన్నీరు శ్రీనివాసరావు, రవి చంద్ర సన్నీ, రాజానాయక్, డేగరమూడి సర్పంచ్ జంపనివీరయ్య చౌదరిపాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహిళా విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి బాలికల పాఠశాలను పూణే లో నెలకొల్పి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళాభ్యుదయానికి ఎనలేని కృషి చేశారని ప్రముఖ హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జిలాని అన్నారు సాహితీ భారతి ఆధ్వర్యంలో జనవరి 3వ తారీఖున బాపట్ల జమేదారు పేటలో జరిగిన సావిత్రిబాయి పూలే 193వ జయంతి సభకు జిలాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించబడినది అని తెలియజేశారు .ఈ సభకు అధ్యక్షత వహించిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వెనుకబడిన వర్గాల బాల బాలికలను విద్యావంతులు చేశారన్నారు , భర్త ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే తో కలసి సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి సతీసహగమనాన్ని ,బాల్యవివాహలను అరికట్టారన్నారు. మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ వితంతు పునర్వివాహాలు జరిపి వారి జీవితాలలో వెలుగు నింపారన్నారు. ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ చివరికి ఆ ప్లేగు వ్యాధే సోకి అమరత్వాన్ని పొందారన్నారు . ఆదం షఫీ మాట్లాడుతూ స్త్రీ విద్యాభివృద్ధికి నాటి సమాజం ఎంతగా వ్యతిరేకించిన షేక్ ఉస్మాన్ అనే అతను మహిళా పాఠశాల నిర్వహణకు తన ఇంటిని ఇచ్చారన్నారు .తన సోదరి అయిన షేక్ ఫాతిమాను సావిత్రిబాయి పూలే కు సహాయకురాలిగా నియమించారు అన్నారు. వారిరువురూ ఉపాధ్యాయ శిక్షణ పొంది స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలియజేశారు. ఈ సభలో ఎన్ కృష్ణ,పువ్వాడ వెంకటేశ్వర్లు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: ఏ ఐ టి యు సి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏ ఐ టి యు సి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బాపట్ల మున్సిపల్ కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేపట్టారు.ప్రత్యక్ష పోరాటం లోకి దిగిన మున్సిపల్ కార్మికులకు మద్దతుగా బాపట్ల జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న హామీ నెరవేర్చాలని సంఘం నేతలు కోరగా ఆర్థిక ఇబ్బందులు కారణంగా సాధ్యం కాదని మంత్రులు తేల్చి చెప్పారని అమరావతి సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి, తదితర అధికారులు పాల్గొనగా కార్మిక సంఘాల నుంచి మున్సిపల్ కార్మికుల సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పోరుమామిళ్ల సుబ్బరాయుడు కో కన్వీనర్లు శంకర్రావు, రమణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రంగనాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాస్, సెక్రటరీ బందెల రవి సమక్షంలో జరిపిన చర్చలు విఫలమైనందున గత్యంతరం లేక జనవరి 3 నుండి సమ్మె చేస్తున్నామని అన్నారు. చర్చల పేరుతో కార్మికులను మభ్య పెట్టే కార్యక్రమం మంత్రులు చేస్తున్నారని అన్నారు. వీరి ప్రధాన డిమాండ్లు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాస్, బాపట్ల జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సుబ్బారావు, అల్లా బక్షి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధికసమ్మె



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 15వ రోజు చేరుకున్న సందర్భంగా శిభిరం ను సందర్శించిన యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, సిఐటియు కే ధనలక్ష్మి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం చిత్త శుద్ధి తో పరిష్కారించాలని డిమాండ్ చేసారు. వీరికి మాసంపూర్ణ సహకారం ఉంటుందాన్ని తెలిపారు. సిఐటియు రాష్ట్ర నాయకురాలు కె. ధనలక్ష్మి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, న్యాయమైన వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం వెంటనే మరో దఫా సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చలు జరపాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు మణి, బాపట్ల సిఐటి యు అధ్యక్షులు మంజుందార్, సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు తిరుమలరెడ్డి. యు టి ఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ వినాయకుమార్, యు టి ఎఫ్ బాపట్ల పట్టణ, మండలం నగరం, అద్దంకి, అమృతలూరు, నిజాంపట్నం, కొల్లూరు, చీరాల, వేటపాలెం, రేపల్లె, తదితరులమండలాల భాద్యులు కోటేశ్వరరావు, ఇ.శ్రీనివాస రావు,సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా నాయకులు మాణిక్యరావు, జాన్ వెస్లీ, మోహన్, రమేష్, నాగమణి, సుధా రాణి, జయశ్రీ, రాజేష్, అశోక్, పాల్గొన్నారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం లో వినతిపత్రం అందచేశారు.

## నేడు మంగళగిరిలో బీసీ సదస్సు



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం జయహో బీసీ క్యాంపెయిన్ లాంచ్ జరగనున్నదని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పులిమి డోలా శివకుమార్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుని అమృత హస్తాలతో బీసీ ప్రచార వాహనాలు ప్రారంభం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల లోని రాష్ట్ర,పార్లమెంట్ నియోజకవర్గ, మండల కమిటీలలోని బీసీ సభ్యులు, వివిధ కులాల సాధికార కమిటీ కన్వీనర్లు, వివిధ బీసీ అనుబంధ సంఘాల కమిటీ సభ్యులతో పాటు ముఖ్య బీసీ నేతలందరూ, మరియుమండల పార్టీ అధ్యక్షులు,టౌన్ పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా కోరుతున్నామని శివ కుమార్ కోరారు.

## సావిత్రిబాయి పూలేకు బిజెపి ఘన నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జయరాం లాడ్జి సమీపంలో ఉన్న సావిత్రి బాయి పూలే బిజెపి నాయకులు గిద్దలూరు నియోజకవర్గం ఓబీసీ మోర్చా నాయకులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి, ఆమె వెనుకబడిన వర్గాలకు అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతి రావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపుని, ఆధునిక విద్యా ద్వారానే స్త్రీలకు సాధ్యపడుతుందన్నారు. ఈమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిరాలుగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసింది ఈమెకు భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుమ్మా రాముడు యాదవ్, కాకునూరు తిరుపాలెడ్డి, పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, నున్న వీర చక్రం, మట్టమల పుల్లయ్య, చింతా బ్రహ్మం, కంచర్ల ప్రవీణ్ గౌడ్, పాండు యాదవ్ పాల్గొనడం జరిగినది.

## మోకాళ్లపై మున్సిపల్ కార్మికులు వినూత్న నిరసన




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మునిసిపల్ కార్మికుల 9వరోజు సమ్మెలో భాగంగా చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో మునిసిపల్ కార్మికులంతా మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లి లో జరిగిన చర్చలు విఫలం కావడంతో భవిష్యత్తు కార్యాచరణను బుధవారం జరిగిన జనరల్ బాడీ సమావేశములో నిర్ణయించారు. ఇప్పటి దాకా జరిగిన సమ్మె కంటే ఇంకా అన్ని సంఘాల తో కలిసి ఉధృతంగా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపున కార్మికులతో నమ్మకంగా చర్చలు జరుపుతూనే రెండోవైపున కార్మికుల పై నిర్భందాన్ని ప్రయోగిస్తున్నదని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య అన్నారు. అందుకు నిదర్శనమే మంగళవారం చీమకుర్తి లో కార్మికుల అరెస్టులు అన్నారు.ప్రభుత్వం పారిశుధ్యకార్మికులను అరెస్టు చేయడమంటే పిచ్చుక పై బ్రహ్మాస్త్రం అన్నారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో యూనియన్ చీమకుర్తి పట్టణ నాయకులు. పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, తప్పెట నరసయ్య, కోటేశ్వరి, చెన్నమ్మ, రాధ, సురేఖ, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య విజయ గోవిందు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన అరివేముల వైసీపీ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల గ్రామానికి చెందిన గ్రామ వైసీపీ అధ్యక్షుడు, పలువురు నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన నాయకులకు తెలుగు దేశం కండువాలు కప్పి అనంతరం ఉగ్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో మండలంలో తెలుగుదేశం గెలుపుకోసం కష్టపడాలని భారీమెజారిటీ సాధించడానికి కృషిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన వారిలో మెడిబోయిన తిరుపతయ్య, కత్తులపల్లి వెంకటసుబ్బారెడ్డి, కె.వెలుగొండయ్య, వెంకటరెడ్డి, ఈశ్వరయ్య ఉన్నారు.

## ఖాజా రహంతుల్లా అకాలమరణం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, మాజీ మండల పరిషత్ కోఅప్షన్ సభ్యుడు షేక్ ఖాజా రంతుల్లా మంగళవారం అకాలమరణం చెందగా మృతదేహాన్ని బుధవారం కోవి లంపాడు తీసుకురాగా పలువురు గ్రామస్థులు మండల నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కోవిలంపాడు గ్రామంలో ప్రతిఒక్కరిని ఆప్యా యంగా పలకరిస్తూ అందరితో కలిసిమెలిసి ఉండే ఖజా రంతుల్లా అకాలమరణం పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి మెడబలిమి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: అంగన వాడీల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కాదని జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయం లో ఇచ్చి మరచిన హామీయేనని ఏపీసిసి సభ్యులు ఎర్రగొం డపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు రెండున్నర ఏళ్లుగా తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ వచ్చారని ఏడాదికాలంగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తూ రెండు నెలల క్రితం సమ్మె నోటీస్ ఇచ్చి 22 రోజులు క్రితం సమ్మె ప్రారంభించారు. సమ్మె ప్రారంభం కాగానే మంత్రివర్గ ఉప సంఘం చర్చలకు పిలిచి జీతాలు పెంపుదలకు నిర్ణయం చేసేందుకు వారం రోజులు గడువు కావాలని కోరింది.15 రోజులు తర్వాత మళ్లీ చర్చలకు పిలిచి ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకునేందుకు 15 రోజులు సమ యం కావాలని కోరారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొదటి నుంచి ప్రశ్నించే వాళ్ళ గొంతును నొక్కేయాలనే విధానాన్ని అమలు చేస్తుందని, ఎవరు ఉద్యమిస్తే వాళ్లే వైసిపి వ్యతిరేకులుగా చూపిస్తుందని పేర్కొన్నారు. వెంటనే వారికి ఇచ్చినటువంటి హామీని నెరవేరుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని దానికి సంబంధించిన జీ.ఓను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు సీసీ డీపి, ఐఏపి విధులతో గిరిజన పివిటిజి గ్రామాల్లో సిసి రోడ్లు తాగునీరు అంగన్వాడి కమ్యూనిటీ భవనాలు మం జూరు చేసి అభివృద్ధి పరిచే వారని, వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆ నిధులన్నీ నొక్కేసారని మండిపడ్డారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్ ఇవ్వకుండా మోసం చేసి స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని పెట్టిన బిజెపితో కలుస్తున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీల నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.

## నేడు మండల టిడిపి సమావేశం: బొమ్మనబోయిన వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 5వ తేదిన కనిగిరి పట్టణంలోని చాకిరాల సమీపంలో తెలుగుదేశం అధినేత, నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత, మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావం పూరించడానికి తలపెట్టిన రా కదలిరా బహిరంగసభకు విజయవంతం చేయడానికి నాయకులు కార్యకర్తలతో చర్చించడానికి నేడు ఉదయం 10గంటలకు సిఎస్ పురం మండల టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు మండల తెలుగుదేశం అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పత్రికాప్రకటనలో వెంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలు ఆరాచకలు అవినీతిదోపిడీ కక్ష్యపూరిత ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి మొట్టమొదటి బహిరంగసభ కనిగిరి నుండి ఎన్నికల శంఖారావం పూరించడానికి మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు సమావేశానికి హాజరుకావాలని మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య ప్రకటనలో మండల టిడిపి నాయకులను కోరారు.

## సమర శంఖారావాన్ని విజయవంతం చేయాలి



పామూరు, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృతంలో ఈనెల 5న కనిగిరిలో చేపట్టనున్న ఎన్నికల సమర శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. 5న కనిగిరిలోని వెలుగొండ ప్రాజెక్ట్ సాధన సమితి ప్రాంగణంలో నిర్వహించనున్న ఎన్నికల సమర శంఖారావం కార్యక్రమానికి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి కనిగిరిలో జరుగు సమర శంఖారావం కార్యక్రమానికి భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు పువ్వాడి వెంకటేశ్వర్లు గ్రామాల్లో టిడిపి నేతలతో చుడిగాలి పర్యటన నిర్వహించి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమర శంఖారావం మండల పరిశీలకులు జంబాపురం రమణారెడ్డి, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, ఉప్పుగండ్ల రమేష్, మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రాములు, అడుసుమల్లి ప్రభాకర్, అడుసుమల్లి నరసింహులు, మన్నం రమణయ్య, పువ్వాడి వెంకట చౌదరి, బైరెడ్డి నాగార్జున రెడ్డి, రెక్కల రమణారెడ్డి మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పాటిమీద పాలెం గ్రామం అంబేద్కర్ యూత్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, మాజీ ఏఎంసి చైర్మన్ మారం వెంకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తమ చేతులు మీదగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బ్యాట్ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రీడలు అంటే చాలా ఇష్టమని అని అంబేద్కర్ యూత్ ఫోర్స్ వారు సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడాకారులకు తమ వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోకూరి రామకృష్ణారెడ్డి, మేళం యంగయ్య, కూడల అంజయ్య, కె.పెద్ద అంజయ్య, కె.యలమంద, కోట రాములు దశరథ రామిరెడ్డి, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కిర్తిపార్టి నాని, బిల్లా వెంకటేశ్వర్లు, పులి రామాంజి, కూడల వెంకటేష్, ధర్నాసి చందు, నోసిన బ్రహ్మయ్య, కీర్తి పాటి రాజు, సంగా రవితేజ, ఇస్తర్ల అరవింద్, కీర్తిపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారిని బి.తిరుమల జ్యోతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంఆర్పి రేట్ల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్లకు ఆమె హెచ్చరించారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో యూరియా 40 టన్నులు ప్రైవేటు డీలర్స్ వద్ద 125 టన్నులు అందుబాటులో ఉన్నాయని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు.

## తారు రోడ్డు నిర్మాణంకు భూమి పూజ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలోని, నేకునంబాదు సచివాలయ పరిధిలో చీమకుర్తి మండల ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మండల ప్రజా పరిషత్ నిధులు నుండి 3 కోట్ల నిధులు తొర్రగుడిపాడు నుండి నేకునంబాదు వరకు 4 కిలోమీటర్ల మేరకు తారు రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేయడం జరిగింది. బుధవారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీమకుర్తి మండల ఎంపిపి యద్దనపూడి శ్రీనివాస్ రావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బోధనతో సమాజ అభ్యున్నతికి కృషి: బాపట్ల రవికుమార్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బడుగు బలహీన, దళిత, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా విద్యను బోధించిన సావిత్రిబాయి పూలే కృషి ఎనలేనిదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని విశ్వశాంతి స్కూల్ ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని జయంతి, ఝాన్సీ, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు బాలమ్మను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి సావిత్రి బాయి పూలే మెమోంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య మాట్లాడుతూ నేడు మహిళలకు విద్యార్థులు అంటే సావిత్రిబాయి పూలే చేసిన కృషిని వివరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ శ్రేయిస్సు కోసమే మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సాహిత్రి బాయి పూలే పనిచేశారని కొనియాడారు. జిల్లా కార్యదర్శి ఎన్ ఎస్ పి రాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి జనవరి మూడో తేదీని మహిళా దినోత్సవం గా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, నేతలు రమేష్ గౌడ్, వీరమల్లు చంద్రమౌళి, మర్రి మాల్యాద్రి, నాగుర్ ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనీయతను చాటుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్

## వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ఇంచార్జ్ హనిమిరెడ్డి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశ్వసనీయతను చాటు కున్నారని వైకాపా అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు.





పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా గొప్ప సంఘ సేవకురాలు దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రిన్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జ్ హనిమి రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు 2,750 నుంచి మూడు వేలకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తొక్కుతుందన్నారు. అనంతరం పెరిగిన పింఛన్ తో పాటు నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్కెన బోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ లు దేసు పద్మేష్, కన్నెబోయిన అనంతలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, కౌన్సిలర్లు కొత్త గొర్ల వెంకట సుబ్బారావు, వైకుంఠ సుబ్బారావమ్మ, చెన్నుపల్లి వెంకటరత్నకుమారి, కొమ్మాలపాటి సుధీర్, గుంటూరు విజయలక్ష్మి, మేడం రమణ, జబ్బర్, ఏజండ్ల నాగరాజు, గుంజి కోటేశ్వరరావు, కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లా భువనేశ్వరి, ఉడత్తు సురేష్, అనుబంధ సంఘాల నేతలు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశంలో పైతాన్ వర్క్‌షాప్

కందుకూరు,మేజర్‌న్యూస్: హైదరాబాద్ కు చెందిన డి కోడ్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ సంస్థ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల మూడవ సంవత్సర ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ విద్యార్థులకు పది రోజుల పైతాన్ వర్క్ షాప్ ను ఈ బుధవారం నుంచి నిర్వహిస్తున్నారు.ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు పైతాన్, మిషన్ లెర్నింగ్ డీప్ లెర్నింగ్ లాంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్స్ ను క్షుణ్ణంగా నేర్చుకుంటారని డి కోడ్ సంస్థ సిఈఓ ఎం. దత్తాత్రేయ గౌడ్ అన్నారు. అలాగే విద్యార్థులు ఈ వర్క్ షాప్ లో వినూత్న



వెబ్ పేజీలను, విండోస్ మరియు ఆండ్రాయిడ్ ఆధారిత అప్లికేషన్స్ ను రూపకల్పన నైపుణ్యాలను అందిపుచ్చుకుంటానన్నారు. ఐటీ రంగంలో మంచి డిమాండ్ ఉన్న ఈ సాఫ్ట్వేర్ లను నేర్చుకోవడంతో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభించే అవకాశం ఉందన్నారు. తమ ఎలక్ట్రికల్ విద్యార్థులు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ వర్క్ షాప్ ద్వారా వినూత్న పరిష్కారాలను విద్యార్థులు కనుక్కొని ప్రశంసలు అందుకోవాలని కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆకాంక్షించారు. తమ విద్యార్థులకు ఆకడమిక్స్ తో పాటు ఉద్యోగ మార్కెట్లో అవసరమైన నైపుణ్యాలను వారికి అందించడానికి ఇలాంటి వర్క్ షాప్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాల యాజమాన్యం అందిస్తున్న ఇలాంటి అవకాశాలను క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకొని విజయవంతంగా వర్క్ షాప్ ను పూర్తి చేసి, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ విద్యార్థులను కోరారు. ఈ వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అకడమిక్ ఇంచార్జ్ ఎస్ఎన్ మీరావలితో పాటు ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపకులు షరీఫ్, ఏడుకొండలు, రూప, శ్రీదేవి, గురు శేషు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభను విజయవంతం చేయాలి: ఇంటూరి

కందుకూరు,మేజర్‌న్యూస్: ఈనెల 5వ తేదీన ప్రకాశం జిల్లా కనిగిరిలో జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బహిరంగ బహిరంగ సభ విజయవంతం కోరుతూ కందుకూరులోని పార్టీ కార్యాలయంలో మండలాల క్యాడర్‌తో నాగేశ్వరరావు మాట్లాడుతూ రా.. కదలిరా కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎన్నికల శంఖారావం పూరించారని తెలిపారు. కనిగిరిలో ఈనెల 5వ తేదీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని చెప్పారు. కనిగిరిలోని పామూరురోడ్డులో గల మధ్యాహ్నం 3 గంటలకు సభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ కిషోర్ బాబు,



కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షుడు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 5న కనిగిరిలో చంద్రబాబు నాయుడు సభను జయప్రదం చేయాలి

## మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, కందుల నారాయణ రెడ్డి





పొదిలి, మేజర్ న్యూస్ : ఈనెల 5వ తేదీన కనిగిరిలో జరిగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని వినుకొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ,మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు కోరారు. బుధవారం స్థానిక విశ్వనాధపురంలో పొదిలి పట్టణ, పొదిలి మండల,కొనకనమిట్ల మండలాల ముఖ్య కార్యకర్తలతో ఈ నెల 5న కనిగిరిలో జరుగనున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రా తెలుగుదేశం పిలుస్తోంది కదలిరా సమర శంఖారావం భారీ బహిరంగ సభ విజయవంతంపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ప్రస్తుత సైకో ప్రభుత్వంపై విరక్తిచెంది ఉన్నారని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపా ప్రభుత్వాన్ని గద్దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అవినీతి అరాచకాలతో పాలన సాగిస్తోందన్నారు. ఇసుక, మద్యం పాలసీల ద్వారా ప్రభుత్వం లక్షల కోట్లు ప్రభుత్వ సొమ్ము దోచుకుతిన్నదన్నారు. చివరికి దేశానికి పట్టుగొమ్మలైన గ్రామ పంచాయతీల నిధులను కూడా దారి మళ్లించి దోచుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 200 ఉన్న పింఛన్ ను 2 వేలు చేశారని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పింఛన్ 3 వేలు చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. సంవత్సరానికి 250 రూపాయల చొప్పున పెంచుతూ ఐదేళ్ల కాలంలో 3 వేలు చేశారన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను నిలువునా మోసం చేశారన్నారు. ఆయా కార్పొరేషన్లకు ఒక రూపాయి కూడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని కార్పొరేషన్లకు తగినన్ని నిధులు కేటాయించారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అప్పట్లో న్యాయం జరిగిందన్నారు. నా ఎస్సీలు,నా బీసీలు, నా మైనారిటీలు అంటూ మాయమాటలతో మోసం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇంతటి మోసంచేసిన ముఖ్యమంత్రి చరిత్ర హీనుడిగా మిగిలిపోవడం ఖాయమన్నారు. నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులను కూడా బహిరంగ సభకు ఆహ్వానించి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు దొడ్డపునేని రాజనాయుడు , పొదిలి మండల పరిశీలకులు గోవిందరెడ్డి , పమిడి రవి కుమార్ ,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, పొదిలి, కొనకనమిట్ల మండలాల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, మూరబోయిన బాబురావు యాదవ్, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ ,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,మాజీ ఏఎంసి చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎయిమ్స్ హాస్పిటల్ మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఎయిమ్స్ హాస్పిటల్ ప్రారంభించిన ఫాదర్ జార్జి థామస్





పొదిలి, మేజర్ న్యూస్: ప్రజలకు ఎయిమ్స్ హాస్టిటల్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఫాదర్ జార్జి థామస్ అన్నారు.బుధవారం స్థానిక విశ్వనాధ పురం లోని మార్కాపురం అడ్డరోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎయిమ్స్ హాస్పిటల్ ను ఆయన ప్రారంభిం చారు.ఈ సంధర్భంగా ఎయిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రామలింగేశ్వరరావు ఫాథర్ జార్జిథామస్, ముఖ్య అతిధులుగా పాల్గొన్న తహసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్ కు బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పొదిలిలో అత్యాధునిక సౌకర్యాలతో ఎయిమ్స్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పొదిలి,మర్రిపూడి,కొనకనమిట్ల మండలాల ప్రజలు ఎయిమ్స్ హాస్పిటల్ వారు కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎయిమ్స్ హాస్పిటల్ చైర్మన్ రామలింగే శ్వర రావు మాట్లాడుతూ తమ హాస్పటల్లో జనరల్ మెడిసిన్,పిడియాట్రిక్, జనరల్ సర్జన్,గై నకాలజీ, నెఫ్రాజీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమం లో డాక్టర్ రమణారెడ్డి, సాల్మన్ రాజు, మేనేజర్ రామారావు, కొనకనమిట్ల వైద్యాధికారి ఎస్పీ బాలయ్య, డాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్, నారాయణ, శానిటరీ ఇనిస్పెక్టర్ మారుతీరావు,నగరపంచాయతీ టౌన్ ప్లానింగ్ అధికారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ చిరస్మరణీయులు:ఎమ్మెల్యే ఏలూరి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్ర ప్రజల కీర్తిని దేశ,విదేశాలలో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి,ఆంధ్రుల ఆరాధ్య దైవం,స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు చిరస్మరణీయులని పరుచూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.బుధవారం మండలంలోని పెదపులివర్రులో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నేషనల్ ఫ్రంట్ మాజీ చైర్మన్, నట విఖ్యాత నటసార్వభౌముడు,పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని విశిష్ట అతిథులు, తెలుగుదేశం పార్టీ శ్రేణుల జయ,జయ ద్వానాల మధ్య ప్రారంభించారు.అనంతరం శ్రీ వరదరాజ స్వామి వారి దేవస్థానం ఆవరణలో జరిగిన బహిరంగ సభకు ఐటీడీపీ కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల స్థితి గతులను చూసి వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ తొమ్మిది నెలల లోనే ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఆనాటి నుండి రాష్ట్రంలో అనేక మార్పులు తీసుకువచ్చారని,పేద వర్గాలకు జనతా వస్త్రాలు,రెండు రూపాయలకే కిలో బియ్యం,ప్రతి వ్యక్తికి గూడు కావాలనే నినాదంతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఎన్టీఆర్ అడుగుజాడలలో ముఖ్య మంత్రి అయిన నారాచంద్రబాబు నాయుడు విజన్‌తో పని చేశారని తెలిపారు. రైతన్నలకు సాగునీటి అవసరాన్ని గుర్తించిన చంద్రబాబు నాయుడు పట్టిసీమను ప్రారంభించి, డెల్టా ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మించి గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్ళించాలనే తలంపుతో సోమవారాన్ని, పోలవరంగా చేసి 70 శాతం పైగా అభివృద్ధి చేశారన్నారు. అమరావతిని నిర్వీర్యం చేశారన్నారు. మరో అతిథి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక అప్రజా స్వామిక పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగైందని, దోపిడీ దొంగలు స్వైర విహారం చేస్తూ ఇసుక, మట్టి, మైనింగ్ తదితరాలను కొల్లగొడుతున్నార న్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు పునరాలోచించి



అభివృద్ధి చేసే తెలుగుదేశం ప్రభుత్వానికి చేయూతనివ్వాలని ఆయన కోరారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఆనందబాబు, ఎమ్మెల్యే సాంబశివరావు తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.తొలుత మండలంలోని వెల్లటూరు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి, నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం వెల్లటూరు నుంచి పెద్దపులివర్రు వరకు ర్యాలీగా వచ్చారు.పెదపులివర్రు గ్రామంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి ఆనందబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్,మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు, వేములపల్లి జగన్నాథరావు,గొట్టిపాటి శ్రీనివాసరావు,గొట్టిపాటి కోటేశ్వరరావు,నూతక్కి దినకర్ బాబు,జంపని వీరయ్య,కొసరాజు సతీష్, డాక్టర్ కనకాల మధుసూదన ప్రసాద్,మైనేని మురళీకృష్ణ, ధూళిపూడి కృష్ణ, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిధిలోని నాయకులు, పెదపులివర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 5న కనిగిరికి 'రా...కదిలి రా'...

**ప్రకాశంలో మొదటి 'ఎన్నికల శంఖారావం' సభను విజయవంతం చేయాలి**

**పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో సభకు తరలిరావాలి**

**ఒంగోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో దామచర్ల పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 5వ తేదీన కనిగిరి నియోజకవర్గంలో చేపట్టిన మొదటి 'ఎన్నికల శంఖారావం' సభను విజయవంతం చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ మొదటిగా ప్రకాశం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గంలో జనవరి 5వ తేదీ సాయంత్రం 3 గంటల ప్రాతంలో జరగబోయే 'రా.. కదలి రా' అనే నినాదంతో మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల విజయ శంఖారావాన్ని ప్రారంభించటానికి రావడం జరుగుతుందన్నారు. మన ఒంగోలు నియోజకవర్గం నుండి ప్రతి ఒక్కరు కూడా తరిలి రావాలని సూచించారు. నియోజకవర్గం నుండి పది వేలు మంది తగ్గకుండా వచ్చేలా చూడాలని డివిజన్ అధ్యక్షులకి గ్రామ కమిటీ అధ్యక్షులకి సూచించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు వినకొండ సుబ్రహ్మణ్యం, మండల పరిశీలకులు, నియోజకవర్గ, నగర, మండల పార్టీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభకు తరలిరావాలి:మారెళ్ల



దర్శి, మేజర్‌న్యూస్: కనిగిరిలో 5వ తేది జరిగే నవ శకం నాంది సభకు టిడిపి కార్యకర్తలు, నాయకులు దర్శి నియోజకవర్గం నుండి భారీగా తరలిరావాలని ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు కోరారు. బహిరంగ సభ, సభా వేదికను ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమెల్యే ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. కనిగిరిలో జనవరి 5వతేదీన జరుగు రా కదిలి రా నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు భారీగా టిడిపి శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య,పొదిలి టౌన్ తెలుగు యువత నాయకులు కొలిపాకుల్ నారాయణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్న జడ్పీటీసీ

## రాజకీయ విలువలు లేని పదవి జడ్పీటీసీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజలకు సేవ చేద్దామని రాజకీయాలలోకి వచ్చాను. వైసిపి పార్టీలో చేరి జడ్పీటీసీగా గెలిచానుకాని వైసీపీ పార్టీ హయాంలో ప్రజలకు ఏమి చేయలేని, విలువలు లేని పదవి జడ్పీటీసీ అయ్యిందని కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి బాపట్ల ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో నారా చంద్రబాబు నాయుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక రాజకీయాలు కూడా రాజ్యాంగ విలువలు లేకుండా జరుగుతున్నాయన్నారు.చంద్రబాబు నాయుడు రాజకీయ విజన్, నరేంద్ర వర్మ చేస్తున్న సేవలు, రాజకీయ విలువలు నచ్చి పార్టీలోకి చేరనున్నారు.నరేంద్ర వర్మ వెంట నడిచి ఆయన గెలుపుకు కృషి చేస్తానని చెప్పారు. కర్లపాలెం ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాష, కర్లపాలెం 13 వ వార్డు మేంబర్ కాలేశా,పెదగొల్లపాలెంకు చెందిన యారం ప్రసాద్‌తో పాటు మరో 25 మంది పార్టీలోకి చేరారు.

# 5న ఎన్నికల సమర శంఖారావంను విజయవంతం చేయండి

## టిడిపి పట్టణ పోర్ మెన్ కమిటీ సమావేశంలో పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 5న కనిగిరిలో వెలిగొండ సాధన ప్రాంగణంలో చేపట్టనున్న ఎన్నికల సమర శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని శేషమహల్ కాంప్లెక్స్‌లోని టిడిపి కార్యాలయంలో టిడిపి పట్టణ పోర్ మెన్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృతంలో 5న జరుగు శంఖారావం బహిరంగ సభ కార్యక్రమానికి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, ఎలమందల రహీముల్లా, షేక్ గౌస్ బాషా, పువ్వాడి వెంకట్‌చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, దేవరపు మాల్యాద్రి గోళ్ళ వీరబాబు, హజరత్, మోబినా మౌలాలి, పత్తు మస్తాన్, షేక్ ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో వైకాపా కార్యాలయం నిర్మాణా నికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. పొదిలి రోడ్డులో వైకాపా కార్యాలయం నిర్మాణా నికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు జరుగుమల్లికి మంత్రి రాక



జరుగమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 4వ తేదీన జరుగు మల్లిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపడు తున్నట్టు ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం నూతన ముగా ఈ మండలంలో 86 మంది పెన్షన్ ఎంపిక చేసిన ట్టు వీరికి రాష్ట్ర పూలపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీద ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంకు మండలం వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొనాలని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు.

## రిటర్న్ గిఫ్ట్ కు రెడీగా ఉండాలని పిలుపు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆర్థిక బకాయిల సాధన కోసం యు.టి.ఎఫ్ రాష్ట్రవ్యాప్త పోరుబాటకు శ్రీకారం చుట్టింది. జిల్లా ప్రధాన కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని యుటిఎఫ్ నాయకులు ప్రకటించారు. ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, పిఆర్ సీ, డిఏలు, పిఎఫ్ తదితర అంశాలపై మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్ కు తాజగా జరిగే ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ప్రకటించారు. బాపట్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయుల 12 గంటల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మెరుగైన పీ.ఆర్.సి అమలు చేస్తామని, సకాలంలో డిఏలు ఇస్తామని 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ పూర్తి భిన్నంగా అమలు జరుగుతుందని ఆరోపించారు. అందుకే ఎన్నికల్లో ఉపాధ్యాయులు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ కు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఇవాల్టి నుండి జనవరి 18 దాకా రాష్ట్రంలో సంబరాలు నిర్వహించండి

**-చామకూరి శ్రీధర్**



బాపట్ల,మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకుని జన్ భాగిదరి కార్యక్రమాలను జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. జన్ భాగిదరి కార్యక్రమాల నిర్వహణ జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ చాంబర్ లో నిర్వహించారు.విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జనవరి 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రాయింగ్, డిబేట్, వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించాలన్నారు. ఏడు నుంచి 11వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలను ఆవిష్కరించాలన్నారు. 9 నుంచి 18 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఫోటో ఎగ్జిబిషన్, లఘు చిత్రాలను ప్రదర్శించాలన్నారు. సామాజిక న్యాయంపై సంతకాల సేకరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. మారథాన్ కార్యక్రమం నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జె. రాజ దిబోరా, డీఈఓ రామారావు, డి ఆర్ డి ఎ పి.డి. సిహెచ్ కృష్ణ, కమిటీ సభ్యులైన సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్‌దారులకు మంత్రి ఆదిమూలపు చేతుల మీదుగా పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం జనవరి నెల నుంచి నూతనంగా ఈ మండలంలో 86 మంది పెన్షన్ దార్లను పంపిణీ కార్యక్రమం ఈనెల నాలుగో తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీడీవో కే. జలజాస్మి తెలిపారు. బుధవారం ఎంపీడీవో మాట్లాడుతూ ఈ పంపిణీ కార్యక్రమం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు ఎంపీడీవో తెలిపారు. గ్రామాల వారీగా వదినేని వారి పాలెం గ్రామపంచాయతీకి పరిధిలో తొమ్మిది పెన్షన్లు, పచ్చవ గ్రామపంచాయతీ పరిధిలో 11 పెన్షన్లు, కామేపల్లి పంచాయితీ పరిధిలో నాలుగు పెన్షన్లు పైడిపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఐదు పెన్షన్లు, నర్సింగ్ హెూల్ గ్రామపంచా యతీ పరిధిలో మూడు పెన్షన్లు, చిలుకూరు పాడు గ్రామపంచాయతీ పరిధిలో 13 పెన్షన్లు, చింతలపాలెం గ్రామపంచాయతీ పరిధిలో 8 పెన్షన్లు, జరుగుమల్లి పంచాయితీ పరిధిలో ఏడు పెన్షన్లు, వావిలేటిపాడు గ్రామపంచాయతీ పరిధిలో పెన్షన్లు 2, తుమాడు గ్రామపంచాయతీ పరిధిలో రెండు పెన్షన్లు, పాలేటిపాడు గ్రామపంచాయతీ పరిధిలో 5, బిట్రగుంట గ్రామపంచాయతీ పరిధిలో ఆరు పెన్షన్లు, నందనవనం గ్రామపంచాయతీ పరిధిలో ఐదు పెన్షన్లు, ఎడ్లూరుపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఆరు పెన్షన్లు నూతనముగా వీరికి జనవరి నెల నుంచి మూడు వేల రూపాయల పెన్షన్లు పంపిణీ కార్యక్రమం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిములపు సురేష్ బాబు చేతుల మీదగా ఈ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు ఎంపీడీవో తెలిపారు. అన్ని గ్రామాల నుంచి నూతన పెన్షన్ దారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు ఈ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంకు ఆయా గ్రామా సర్పంచులు ఎంపిటీసీలు జడ్పీటీసీలు గ్రామ వాలంటీర్లు తప్పని సరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# సమర శంఖారావం బహిరంగ సభకు జన సేకరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సమర శంకరావ బహిరంగ సభ కి జన సేకరణ కార్యక్రమం బుధవారం నాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో టిడిపి పరిశీలకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్తార్, మండల టీడీపీ నాయకులు పర్యటించి కార్యకర్తలను తెలుగుదేశం అభిమానులను విరివిగా పాల్గొని చంద్రబాబు నాయుడు సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. మండలంలోని గుడిపాటిపల్లె, పిఎన్ఆర్, జాల్లపాలెం, ఇమ్మడి చెరువు, గన్నవరం, వెలిగండ్ల, కంకణంపాడు, మొగులూరు, హుస్సేన్ పురం తదితర గ్రామాల్లో విస్తృతంగా వారు పర్యటించారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్, తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు సాల్మన్ రాజ్, వెంకటేశ్వర్లు, రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, మొటాటి వెంకటసుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలి: ఎంపీడీవో ఆదేశం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జగనన్న ఇళ్ల నిర్మాణం పనులు జనవరి నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని ఎంపీడీవో కే.జల జాస్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయో వాటి గల కారణాలు ఏమిటి లబ్ధిదారులకి నగదు లేక లేకపోతే ఇసుక సరఫరా లేకపో వడం బిల్లులు ఏమైనా పెండింగ్లో ఉన్నాయా గల కారణాలు తెలియాలని హౌసింగ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. స్పందించిన హౌసింగ్ అధికారి మాట్లాడు తూ పట్టాలు తీసుకున్నారు. హైదరాబాదు బెంగళూరు మెద్రాసు వెళ్లారు. అక్కడ పనులకి చేసుకుంటూ జీవన సాగిస్తున్నారు. మా పట్టాలు మాకు ఉంటాయి, మా దగ్గర సోమత్ ఉన్నప్పుడు కట్టుకుంటాం, ఇప్పుడు అంత తొందర పడే అవసరం మాకు లేదు అని అంటున్నారని హౌసింగ్ అధికారి ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. మరికొన్ని చోట్ల కట్టుకునేందుకు స్తోమత లేక నిలిపివేసినట్టు ఆయన తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఈ నిర్మాణం పనులు వేగవంతం చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ బి.అవినాష్, వావిలేడుపాడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా వికలాంగులకు షేక్ రఫీ,తమ్ముల్లూరి శ్రీనివాసులు,లక్ష్మయ్యలకు బియ్యం,సరుకులు పంపిణీ చేశారు. అనంతరం రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివ రావు మాట్లాడుతూ భారతదేశం లోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా దేశప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, కోశాధికారి చెరుకూరి నాగేశ్వరరావు,అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, ఎఫర్ట్ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు, పాస్ట్ ప్రెసిడెంట్స్ అంకమ్మ చౌదరి,లక్ష్మయ్య, బసవయ్య, జాష్టి సాంబశివరావు, సాంబశివరావు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నామినేషన్ పది రోజులకు ముందు వరకు కూడా ఓటరు నమోదు ప్రక్రియ ఉంటుంది: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ జనవరి 22వ తేదీన జిల్లాలో ప్రకటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలియజేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. జిల్లాలో ఓటర్ల నమోదు, మార్పులు కొరకు ఇప్పటివరకు ఒక లక్ష 84 వేల 258 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ఫామ్-6లు,7లు, 8లు కలిపి ఇప్పటి వరకు 417 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. నూతన ఓటర్ల నమోదు కొరకు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. నామినేషన్ కు పది రోజుల ముందు వరకు కూడా ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, బిజెపి ప్రతినిధి కె.వి రామకృష్ణ, ఇండియన్ కాంగ్రెస్ ప్రతినిధి డి.రవి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎస్. కె. సంసుద్దీన్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఐ.మాల్యాద్రి, సిపిఎం ప్రతినిధి సిహెచ్ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ధ్యేయం: అశోక్ బాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు అభివృద్ధి అందించడంలో సంక్షేమ పథకాల రూపకల్పనలో రాష్ట్రం ముందంజలో ఉందని వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నుండి పల్లికోన రైల్వే గేట్ వరకు ఆర్ అండ్ బి రహదారి మార్గ అభివృద్ధి పనులకు అశోక్ బాబు బుధవారం టెంకాయ కొట్టి జెసిబి తో పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లికోన నుండి భట్టిప్రోలు వరకు 6 కిలోమీటర్ల మేర,బీటీ రోడ్డు ఇరువైపులా గుంతలు ఏర్పడి పాదచారులు,వాహన చోదకులు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.పార్టీ నాయకుల సూచనల మేర ఈ పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో సమస్యల ఉన్న ఎడల తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.అనంతరం యార్డ్ వద్ద నుండి బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించి పలువురిని కలుసుకున్నారు.భట్టిప్రోలు వెల్లటూరు రహదారి మార్గం ప్రక్కన ఉన్న భట్టిప్రోలు చేనేత సహకార సంఘ సభ్యుల నివేశన స్థలాలను ఆయన పరిశీలించారు.ఆ స్థలాలకు కావలసిన మౌలిక వసతులను చేనేత నాయకుని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన రోడ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి 30 అడుగుల రోడ్డును నిర్మించేందుకు,రాష్ట్ర మంత్రి నాగార్జున సహకారంతో కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితామల్లేశ్వర రావు, జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ, గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి చెన్నయ్య,వైస్ ఎంపీపీలు కే.పిచ్చియ్య శాస్త్రి,మల్లోలు ఉషారాణి, సూరేపల్లి పెద్దబుజ్జి,సూరేపల్లి సర్పంచ్ సత్యనారాయణ,కుందేటి రమేష్,వేల్పూరి బాలసుబ్రమణ్యం(చిన్నారి)పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి వైసిపికె సాధ్యం

సంతమాగులూరు, మేజర్ న్యూస్: సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని అద్దంకి వైసిపి ఇంచార్జ్ పాణ్యం హనీమిరెడ్డి అన్నారు మండల కాంప్లెక్స్ భవనంలో



ప్రభుత్వం ఈనెల జనవరి నుండి సామాజిక పింఛన్లను 3000 రూపాయలు చేయగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు ఆరోగ్యశ్రీ వైయస్సార్ ఆసరా రైతు భరోసా విద్యా దీవెన వడ్డీ పథకాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే చెందుతుందన్నారు అంతకుముందు మండల కాంప్లెక్స్ భవనంలో మహాత్మా గాంధీ వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ చింత రామారావు జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

చీరాల, మేజర్ న్యూస్: మహిళలకు అక్షర జ్ఞానానికి మార్గం వేచిన చదువు తల్లి సావిత్రీ భాయ్ పూలే అని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కాటి మార్క్ అన్నారు. సావిత్రీ భాయ్ పూలే జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక ఐక్యనగర్ లోని బీఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాటి మార్క్ మాట్లాడుతూ అణిచివేతకు గురవు



తున్న మహిళలకు నాగరికపు సమాజాన్ని నిర్మించ డానికి సావిత్రీ భాయ్ కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు దుడ్డు భాస్కర్‌రావు, చిట్టిమల సంగీతరావు, షేక్ బాజి షరీఫ్, కుంచాల పుల్లయ్య, మహేంద్ర, సుధాకర్, జాన్, సునీత, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి వద్దకే వైద్య శిబిరాలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందు తున్నాయని డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. స్థానిక మరియమ్మపేటలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్య క్రమంలో భాగంగా ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీఎంహెచ్‌వో విజ యమ్మ మాట్లాడుతూ



జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ పి యేసయ్య, ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ హాస్పటల్ శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి నవీన్‌కుమార్, ఎండి తాడివలస దేవరాజు, సిహెచ్‌సి వైద్యులు డాక్టర్‌లు గంజి శిరీష, చంద్రశేఖర్, శేషు, ఆరోగ్య మిత్రలు, వైద్య సిబ్బంది, వాలంటరీలు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుబాబుకు ఆర్ధిక సాయం

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య మండల బీసీ సెల్ కార్యదర్శి ముద్రగడ ఏసుబాబుకు ఆర్ధిక సాయం అందజేశారు. మండలంలోని తోటవారిపాలెం గ్రామానికి చెందిన ఏసుబాబు తండ్రి సీతారామయ్య దశదిన కర్మ బుధవారం నిర్వహించగా ఎంఎం కొండయ్య



కొంత ఆర్ధిక సాయం ఏసుబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు అంగిరేకుల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ అబ్జర్వర్ పులిమి డోల శివ కుమార్, బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రావూరి శేషగిరిరావు, బీసీ సెల్ కార్యదర్శి కటికల ఆంజనేయులు, కార్యదర్శి గవిని నాగరాజు, షేక్ జాన్ బాష, ఎరిచర్ల కృష్ణ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2

## - సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో కోట గడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ పరిశీలించి ఆరోగ్య శిబిరంలోని వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా సీనియర్ మెడికల్ డాక్టర్ షేక్ సుమయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పరిరక్షణ కొరకు జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం జగనన్న ఆరోగ్యశ్రీ కార్యక్రమం ఏర్పాటు చేసిందని రెండవ దశ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో గ్రామీణ ప్రాంతాల కోసం 92 రకాల మందులు పట్టణ ప్రాంతాల కోసం 152 రకాల మందులు కూడా సిద్ధం చేశారని వీటితోపాటు అత్యవసర వినియోగం కోసం 14 మంది వైద్య పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయని అన్ని ఇళ్లలో దీర్ఘకాలిక రోగులు గర్భవతులు బాలింతలతో పాటు ప్రసవానంతరం రక్ష సేవలు అన్ని వయసుల వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలను అందిస్తారని ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కోటగడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ మహబూబ్ షరీఫ్, నంద్యాల రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బార్గవర్ధన్ రెడ్డి, స్పెషలిస్ట్ డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్లు ఇతర ఆరోగ్య సిబ్బంది, ఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని రోటరీ కార్యాలయం నందు జరిగిన ఈ వేడుకలలో ముందుగా సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే దంపతులు చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే



తొలి మహిళ ఉపాధ్యాయుని అని మొదట బాలికా పాఠశాల ని స్థాపించి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని, వితంతు కుమారుని దత్తత తీసుకొని పెంచుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మల్లాది శ్రీనివాసరావు, కార్యదర్శి చప్పిడి వీరయ్య, కోశాధికారి కొల్లా భువనేశ్వరి, ఉబ్బా దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, సంధి రెడ్డి శ్రీనివాసరావు, రఫీ, హరిప్రసాద్, పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సహకరించండి

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీ వంతు సహకారం అందజేయాలని మాజి కేంద్ర మంత్రి జేడీ శీలం వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలం శామ్యూల్ మోజెస్‌ను కోరారు. స్థానిక శామ్యూల్



మోజెస్ నివాస గృహానికి జేడీ శీలం వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరి, పార్టీని నియోజకవర్గంలో పటిష్ట పరచాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా శామ్యూల్ మోజెస్ జేడీ శీలం ఆహ్వానానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ దళిత నాయకులతో శ్రేయోభిలాషులతో సంప్రదించిన త్వరలో తన నిర్ణయాన్ని తెలుపుతాయని సమాధానమిచ్చారు.

# నైపుణ్యం వెలికితీసేందుకు మనోవికాసం

చీరాల, మేజర్ న్యూస్: మనో వికాసం సంస్థ విద్యార్ధుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తుందని మండల విద్యాశాఖాధికారి పుల్లెల సుబ్రమణ్యేశ్వరరావు కొనియాడారు. స్థానిక పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో బుధవారం మనో వికాస సంస్థ కన్వీనర్ నాయుడు ప్రతాపరెడ్డి ఆధ్వ ర్యంలో విద్యార్ధులకు పల రకాల పోటీ పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు నిర్వహించిన చేతి రాత, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో విజేతలైన



విద్యార్ధులకు ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు చేతుల మీదు గా బహుమతులను ప్రధానం చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాల్మన్ రాజు, పవని భానుచంద్రమూర్తి, కె రాజేంద్రప్రసాద్, సుశీల, రమణారావు, క్రీస్తు రాజయ్యం, సల్మా తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను సీఎం జగన్ నెరవేర్చారు

## –శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పింఛన్‌దారులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చారని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి గుర్తు చేశారు. స్థానిక ఎన్ ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ఆవరణంలో బుధవారం నూతనంగా మంజూరైన పింఛన్ నగదును లబ్ధిదారులకు కరణం



బలరాం అందజేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 7455 మందికి అక్షరాల రెండు కోట్ల ఏడు లక్షల నగదు ప్రతి నేరుగా లబ్ధిదారుల చేతికి అందుతున్నా యని గుర్తు చేశారు. అన్ని వర్గాలలో ఆర్ధికంగా బలహీన పడిన వారికి ఆర్ధిక చేయూత అందజేస్తున్న సీఎం జగన్మోహనరెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, మల్లెల లలితారాజశేఖర్, యాతం మేరిబాబు, చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరి అనిల్, కోంద్రు బాబ్జి, మొగిలి బాబ్జి, చిలుకోటి శ్రీనివాస రావు, మేడూరి శివ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 193వ జయంతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరులోని మాల మహానాడు తన కార్యాలయంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య మాట్లాడుతూ మహా సాధ్వి భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహా గొప్ప సంఘసంస్కర్త అంతే కాదు కులమత



బేధాలకు అతీతంగా మొట్టమొదటిసారిగా మహిళల కోసం స్కూల్స్, హాస్టల్స్ నిర్మించిన గొప్ప త్యాగశీలి అని దారా కొనియాడారు. జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేకి తానే గురువుగా చదువు నేర్పించారన్నారు. అప్పటి పరిస్థితుల్లో మనువాదులు నిమ్న జాతులు ఎవరు చదువుకోకూడదు బడికి రాకూడదు ఫాటాలు వినకూడదు ఎవరన్నా చదువుకున్న వారి నాలుక కోస్తాం విన్న చెవిలో సీసం పోస్తాం అంటూ ఊరికి దూరంగా ఉంచిన మనువాద కుట్రాలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే సొంతంగా తానే ఉపాధ్యాయురాలై మహిళల కోసం స్కూల్స్, హాస్టల్లు నిర్మించి మహిళలకు చదువులు నేర్పించి వారిని అన్ని రంగాలలో తీర్చిదిద్దిన మహాతల్లి అని కొనియాడారు. అంతేకాదు 1852లో మహిళ సేవ మండల్ అనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారు. జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఘనంగా జరుపుకోవాలని మరొక్కసారి ఆ తల్లికి పాదాభివందనాలు తెలిపిన వారిలో ఇండ్ల తోట కుమార్, కాకుమాను రవి పాల్గొని నివాళులర్పించారు.

# రూ.3వేలు పెన్షన్ అందచేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని క్లబ్ రోడ్ వార్డు సచివాలయంలో వైయస్సార్ సామాజిక పెన్షన్ల పంపిణీ వారోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎనిమిదో వార్డు కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ముద్దర్ల లక్ష్మీదేవి శ్రీనివాసులు గార్ల హాజరై 2, 750 రూపాలు ఉన్న వైఎస్సార్ సామాజిక పెన్షన్ జనవరినెల నుండి 3వేలు రూపాయాలు నగదును పెన్షన్ లబ్ధిదారులకు అందజేసిన అనంతరం ప్రసంగిస్తూ భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హత ప్రామాణికంగా అవ్వ తాతలకు వితంతువులకు అక్క చెల్లెమ్మలకు అంగవైకల్యంకలిగిన అన్న తమ్ములకు మూడు వేల రూపాయలు పించను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం అవ్వా తాతల పించన్ కానుకపై చేసినా ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పథకాలు అర్హత ఉన్నా ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ వార్డు వాలంటరీ వ్యవస్థ వాలంటీర్స్ సూర్యోదయానికి మునుపే ప్రతి అవ్వ ప్రతి తాతల గడపల వద్దకు వెళ్లి చక్కటి చెరగని చిరునవ్వుతో ప్రేమ ఆప్యాయతలు పంచుతూ శుభోదయం తెలుపుతూ వైఎస్సార్ సామాజిక పెన్షన్ కానుక అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

# నూతన అర్చకుడు నియామకం

## 'సూర్య' వార్తకు స్పందన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: శ్రీ గుంటి గంగా భవాని దేవస్థానం నందు పనిచేయుచున్న ఏ.సాంబశివ రావును అర్చన కార్యక్రమాలకు ఆటంకం కలిగించినందుకు మరియు ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు చెనందుకు గాను క్రమశిక్షణ చర్యలు తీసుకొనుచు తేదీ 3/1/24 నుండి విధుల నుండి తొలగిస్తూ ఆలయ ఈఓ పీ.కార్తిక్ అదేశాలు జారీ చేశారు. గంగమ్మ గర్భగుడికి తాళం వేసిన వార్త నేటి దినపత్రక 'సూర్య'లో రావటంతో స్పందించిన అధికారులు గంగమ్మ అర్చకుడిగా నూతన వ్యక్తులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ స్థానములో అదే సామాజిక వర్గానికి చెందిన ప్రస్తుతము ఆలయము నందు గల పుట్టదగ్గర పనిచేయుచున్న మెట్టల బలరాజునును నియమిస్తూ అదేశాలు జారీ చేయటమైనది. అధికారుల ఉత్తరువులను మీరినను, ఆలయ ప్రతిష్టకు భంగము గలిగించి భక్తులకు అసౌకర్యము ఎవరు కలిగిచినను కఠిన చర్యలు తీసుకొనబడునని ఈఓ పీ.కార్తిక్ వెల్లడించారు.

# వ్యాసరచన పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

అద్దంకి, మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన వ్యాసరచన పోటీలలో అద్దంకి



బంగ్లా రోడ్డు నందుగల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారు. బంగ్లా రోడ్డు నందుగల శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కాట్రగడ్డ రవీంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విజిఆర్ డయాబెటిస్ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనిపించినట్లు తెలియజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, మరియు కన్సోలేషన్ బహుమతులకు ఒక్కో శ్రేణిలో నలుగురు చొప్పున ఎంపికైనట్లు తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పోటీ పరీక్షలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యాసరచన పోటీలలో నలుగురు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉందన్నారు. పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనపరచడానికి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీహరి, వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, ఏవో నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

# పేదలకు సాయం చేయడమే లక్ష్యం

## – వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ

చీరాల, మేజర్ న్యూస్: నిరుపేదలకు అవసరమైన సాయం చేయడమే ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ లక్ష్యమని ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ అన్నారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో బుధవారం వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా 203 డిస్ట్రిక్ మాజి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య



మరియు డిస్ట్రిక్ గవర్నర్ పి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజి అధ్యక్షుడు దోగుపర్తి వెంకట సురేష్ తన సొంత నిధులతో సమకూర్చిన సైకిల్‌ను పేద విద్యార్థి అయిన గుండాల నిఖిలేష్‌కు సీతా రామయ్య, శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. వాకర్స్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని ముఖ్య అతిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చారుగుళ్ళ గురుప్రసాద్, కోశాధికారి గొడవర్తి సుధాకర్‌రావు, అమరా వీరాంజ నేయులు, వలివేటి మురళీకృష్ణ, డి తిరుపతిరావు, బధిరీనాథ్, శీరాం రమేష్ తదితర వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన రూ.3వేలు పెన్షన్ అందచేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని బందెల దొడ్డి బజార్ సచివాలయంలో పెరిగిన పెన్షన్ పథకం పండుగ వాతావరణంగా నిర్వహించారు. వైఎస్ఆర్ పెన్షన్ స్కీమ్ ద్వారా అవ్వ ,తాత లకు ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం ప్రతి నెల పెన్షన్ రూ.3వేలు ఇస్తూ జనవరి 2024 నుండి అమలు చేయడం జరిగింది. లబ్ధిదారులకు పెరిగిన పెన్షన్, అలాగే కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పరుచూరి సుభాషిణి, ఖాదర్ ఖాన్, వైఎస్ఆర్సిపి నాయకులు పరుచూరి నాగేశ్వరరావు, గుర్రాల మల్లిఖార్జున,ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది శివ కుమార్, నాగార్జున, గురుసత్యం, వాలంటీర్లు సాయి కుమార్, సునిల్, నరేష్ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



# అనాథ శవానికి అంత్యక్రియలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం నందు క్లబ్ రోడ్ ఫారెస్ట్ ఆఫీస్ ఏరియాలో భిక్షాటన చేసుకొని జీవించేవారు ఈయన ఎక్కడి నుంచి వచ్చారు ఏ ఊర్లో జన్మించారు, ఈయన ఎవరో తెలియదు ఏ పరిస్థితుల్లో గిద్దలూరు వచ్చారో ఎవరికి తెలియని విషయం అల్లంత దూరం నుండి ఆకలి కోసం తట్టుకోలేక గిద్దలూరు వచ్చి బిక్షాటన చేసుకొని జీవించేవాడు. గజ గజ వనికే చలికి, ఎర్రటి ఎండకు తట్టుకొని ఉండటానికి నీడ లేక ఎవరికి చెప్పుకోలేక మూగరోధనతో జీవించేవాడని క్లబ్ రోడ్ చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులు పాపం అని చనిపోయిన మనిషిని చూసి బాధపడ్డారు. రోజు మాదిరిగా మంగళవారం రాత్రి ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సునైనా టు వీలర్ ఫైనాన్స్ ఆఫీస్ ముందు నిద్రించేవాడు. షాపు వాళ్ళు వచ్చి చూసేసరికి కూడా రోజు తెల్లారి వెళ్ళిపోతాడు కదా ఈరోజు ఇంకా నిద్రిస్తున్నాడు ఏమని పిలిచారు ఆయన పలకపోవడంతో యజమాని దుప్పటి తీసి చూసేసరికి చనిపోయి ఉన్నట్టుంది అని చుట్టుపక్క వాళ్ళందరిని పిలచి చూసే సరికి చనిపొయి వున్నాడని తెలిసింది. వెంటనే రైల్వే స్టేషన్ ముందు పాత చెప్పులు కుట్టుకునే గుర్రం పుల్లయ్యకు సమాచారం అందించారు. గుర్రం పుల్లయ్య బియస్ నారాయణరెడ్డికి సెల్ ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన బియస్ నారాయణరెడ్డి స్వయంగా పోలీస్ స్టేషన్ వెళ్లి సమాచారం అందించారు. పోలీస్ వారు హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డిని పంపి మున్సిపాలిటీ ద్వారా పంచనామా చేశారు. తర్వాత అనాధ శవాన్ని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకుల ఆధ్వర్యంలో కరోనా బ్యాచ్ మున్సిపాలిటీ వారిచే కొండపేట రోడ్‌లో ఉన్న స్మశాన వాటికలో బూడుపు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దత్తాత్రేయ ఆచారి, బాలస్వామి, తిరుమల టింబర్ డిపో యజమాని షేక్ షబ్బీర్, విలేకరి కృష్ణమాచారి, ఓబయ్య, గురయ్యా తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్ - 2 కార్యక్రమం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ -టూ కార్యక్రమం గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కోట గడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య ప్రారంభించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతోనే అభివృద్ధి ప్రతి గడపకు నాణ్యమైన వైద్యం అందించాలనే తలంపుతో శ్రీకారం చుట్టిన బృహత్తర కార్యక్రమం జగనన్న ఆరోగ్య కార్యక్రమం ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకొమని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, గిద్దలూరు నగర పంచాయితి వైస్ చైర్మన్లు ఆర్‌డి రామకృష్ణ కాతా దీపికా, కోట గడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి షరీఫ్, నంద్యాల రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భార్గవ రెడ్డి, సంజీరాంపేట వైద్యాధికారిణి సుమయ, వార్డు కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు, జెసిస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. సభకు అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, సావిత్రి బాయి పూలే జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని ప్రతి ఒక్కరూ ఆమె పంథా లోనే నడిచి సాధికారతను సాధించాలని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ సుజాత,మహిళా సాధికారత కన్వీనర్ అయిన షేనాజ్ బేగం,మైత్రి, ,డాక్టర్ కె.వి పద్మావతి, డాక్టర్ అనూష , ఇంద్రజ, డాక్టర్ మహబూబ్ , డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కరుణ కుమార్ తదితరులుపాల్గొన్నారు.



# 5న జరుగు ఎన్నికల శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయండి

## - మెడబలిమి వెంకట్రావు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఈనెల 5న కనిగిరిలో ఎన్నికల శంఖారావం బహిరంగ సభ జరుగుతుందని బహిరంగ సభను విజయవంతం చేయా లని మెడ బలిమి వెంకటరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం రావాలన్నా పరిశ్రమలు రావా లన్న మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవలసినటువంటి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అదేవిధంగా ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. శంఖారావ సభకు నియోజకవర్గంలోని మండలాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



# అన్నదాతలకు ఘన సత్కారం

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కుందుర్తి గ్రామంలో కార్తీక మాసం మొదటి రోజు నుండి జనవరి మూడవ తేదీ వరకు



గ్రామంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు సోదరులు ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు శ్రీనివాసులను మరియు సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేసిన గోరంట్ల చేనాలను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మోటుపల్లి వాసు కొప్పుక కొండలు రావులపల్లి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## హాల్ టిక్కెట్ ఇవ్వడం లేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

కందుకూరు, మేజర్‌న్యూస్: పరీక్షకు టైమ్ అవుతున్న హాల్‌టిక్కెట్లు ఇవ్వడం లేదు.. అడిగినసమాధానం చెప్పడం లేదు.. మీరైన జోక్యం చేసుకొని తమకు హాల్ టిక్కెట్లు ఇప్పించండని నర్సింగ్ విద్యార్థినిలు పోలీసులను ఆశ్రయించిన సంఘటన కందుకూరులో చోటు చేసుకుంది...

పట్టణంలోని కాళిదాసు వారి వీధి లో ఉన్న కోటారెడ్డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో నర్సింగ్ చేస్తున్న విద్యార్థులకు పరీక్షలు మొదలైనాయి. అయితే వారిలో



కొంతమందికి యాజమాన్యం అడిగిన నగదును ఇవ్వకపోవడంతో వారికి పరీక్ష రాయటానికి వీలు లేకుండా హాల్ టికెట్ ఇవ్వలేదు. హాల్ టికెట్ ఇవ్వాలంటే 30 వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని లేనిపక్షంలో మీకు హాల్ టికెట్ ఇచ్చేది లేదంటూ బయటకు నెట్టేసి తలుపులు వేశారని విద్యార్థినిల తల్లిదండ్రులు అంటున్నారు. దీంతో ఆ తల్లిదండ్రులు పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని జరిగిన విషయాన్ని పోలీసులకు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు నర్సింగ్‌కళాశాలకు వెళ్లి అక్కడి సిబ్బందితో మాట్లాడారు అయితే అక్కడ అనుకున్న మేర స్పందనరాకపోవడంతో విద్యార్థినిలు ఇచ్చిన ఫిర్యాదును నమోదు చేసేందుకు సిద్దమైనారు. అయితే విషయం తెలుసుకున్న యాజమాన్యం తగ్గి హాల్ టికెట్ ను ఇవ్వటానికి సిద్ధపడ్డారు. పోలీసులను ఆశ్రయించిన వారు ఇద్దరైతే మరికొంతమంది మా పరిస్థితి కూడా ఇలాగే ఉంది మాకు న్యాయం చేయండి అంటూ బయటకు వస్తున్నారు. పోలీసులు నర్సింగ్ కళాశాలయాజమాన్యంతో మాట్లాడి విద్యార్థినిలు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు దుర్మరణం

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని జంగంగుంట్ల సమీపంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కారు మరియు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న రవి అతని కుమారుడు ఆరు సంవత్సరాలు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది వివరాల్లోకి వెళితే ఉదయం కంభంలో కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న రవి అతని ఆరేళ్ళ వయస్సు గల కుమారుడికి ఆరోగ్యం బాగాలేక మార్కాపురంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలు చికిత్స నిమిత్తం ద్విచక్ర వాహనంపై చికిత్స చేయించుకుని తిరుగు ప్రయాణంలో కంభం మండలం జంగంగుట సమీపంలో కంభం నివాసి అయిన ఆచారి అతని



భార్య తన సొంత పనుల మీద మార్కాపురం వెళుతుండగా ఫోనులో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. రవి, అతని కుమారుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మధ్యాహ్నం సమయం కావడంతో ఎటువంటి వాహనాలు లేకపోవడంతో అతి వేగంగా వెళ్తున్నాడు అని ఈ ప్రమాదానికి ప్రథమ కారణమని కారు నడిపిస్తున్న వ్యక్తిదే తప్పు అని సమీపంలో పొలం పని చేసుకుంటున్న రైతులు వివరించారు. హఠాత్తుగా పెద్ద శబ్దం రావడంతో రైతులు ఏమి జరిగిందో అన్న భయంతో అటుగా రోడ్డు వైపు చూడగా కారు ఢీకొట్టిందని అమాంతం ద్విచక్ర వాహనంపై ఉన్న బాలుడు సుమారు 20 అడుగుల మేర పైకి లేచి కింద పడడంతో తల నుజ్జునుజ్జు కావడంతో బాలుడు అక్కడికక్కడ మృతి చెందడం జరిగింది. బాలుని తండ్రి రవి అతనికి కూడా తలకు తీవ్ర గాయాలు కాగా రెండు కాళ్లు విరిగిపోవడం, చేతులు విరిగిపోవడంతో అతను కూడా అక్కడికక్కడే మృతి చెందాడని రైతులు చెప్పారు, కార్లో ఉన్న భార్య భర్తలకు స్వల్ప గాయాలయ్యాయి అని ఇద్దరిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి కాపాడదమని అక్కడికి వచ్చేలోపలే ఇద్దరు చనిపోయారని పోలీసు వారికి సమాచారం ఇచ్చారు సమాచారం తెలుసుకున్నపోలీసు వారు కూడా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అలాగే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసు వారు తెలిపారు.

## దేశంలోనే ఎక్కువ పింఛన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్



కందుకూరు, మేజర్‌న్యూస్: దేశంలో ఎక్కువ పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో కందుకూరు మున్సిపాలిటి పరిధిలోని ఫింఛన్‌దారులకు పెంచిన సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతోనే పింఛన్ పెంపు 3వేల రూపాయల సాధ్యమైందని తెలిపారు. నాలుగున్నరేళ్లలోనే రూ.1.47 లక్షల పింఛన్‌లు అందజేశారన్నారు. చంద్రబాబు హయాంలో కొత్తగా పింఛన్ మంజూరు కావాలంటే నరకమేఅని వైకాపా ప్రభుత్వంలో ఇప్పటి వరకూ 28.35 లక్షల కొత్త పింఛన్లు ఇచ్చాము అని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్స్ ఇచ్చేటప్పుడు కులం మతం ప్రాంతం వర్గం వర్ణం పార్టీలు చూడకుండా అర్హత ప్రామాణికంగా జగనన్న ప్రభుత్వం ఇచ్చింది అని వివరించిన ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి వివరించారు. నవరత్నాలలో భాగంగా సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల ప్రత్యేకించి వృద్ధుల మరియు వికలాంగుల కు పెన్షన్ పెంపు వలన మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎస్ మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెత్తందారి పాలన నడుస్తుంది

### - వైసీపీ పాలనలో బడుగుబలహీన వర్గాలకు అన్యాయం - టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పెత్తందారి పాలన నడుస్తుందని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి జగన్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలం, తాటిచర్ల గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలోని పేద, బడుగుబలహీన వర్గాలను దోచుకోవటమే పనిగా పెట్టుకుందని, వైసీపీ పాలనలో దోపిడీలు, అరాచకాలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీల పై దాడులు చేస్తూ రాష్ట్రంలో పెత్తందారి పాలన చేస్తున్నారని, వైసీపీ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకు అన్నీ వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశానని, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు, సిమెంట్ రోడ్లు, పెన్షన్లు, పక్కా గృహాలు, ముఖ్యమంత్రి సహాయనిధి, వంటి సంక్షేమ పథకాలను అందించటం జరిగిందని గుర్తు చేశారు. గిద్దలూరు నియోజకవర్గం పై మమకారంతో ఎన్నో అభివృద్ధి పనులకు ప్రారంభిస్తే అధికారంలోకి వైసీపీ పాలకులు వాటిని ఒక్క అడుగు కూడా ముందుకు సాగనివ్వలేదని, అభివృద్ధి సంక్షేమం పట్టని వైసీపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలపాలని టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవ రెడ్డి, మండల పరిశీలకురాలు వై ఝాన్సీ,



మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బోనేని జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి, గోడి ఓబులరెడ్డి, తాటిచర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి మల్లిఖార్జున రెడ్డి, రోసిరెడ్డి, కాశీరావు, బొమ్మని రవి, పందిళ్ళ పుల్లయ్య, పందనబోయిన భూపాల్ యాదవ్, బాలరాజు, రామమోహన్, నాయుడు, బొమ్మని శ్రీను, మేకల నరసింహులు, పాల్వాది వెంకటేష్, పొట్టేటి క్రిష్టాఫర్, బోనేని ప్రసాద్, నాగశేషులు, పందిళ్ళ నగేష్, శ్రీరాములు, భోగోలు నడిపన్న, యల్లయ్య, మరియు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ చిన్నబోయిన రామకృష్ణ యాదవ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ తనిఖీ

అర్ధవీడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా అర్ధవీడు తహసిల్దార్ కార్యాలయం బుధవారం మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా పలు రికార్డులను పరిశీలించి



సంతృప్తి వ్యక్తం పరిచారు. అలాగే వెలుగొండ ప్రాజెక్ట్, పలు గ్రామాల గురించి అర్ధవీడు తహసిల్దార్ షేక్ అత్తార్ నాయబ్ హుస్సేన్ సబ్ కలెక్టర్‌కు వివరించడం జరిగింది. అనంతరం రెవిన్యూ సిబ్బందిలకు సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

## సామూహిక గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 2 నుండి 31వ తేదీల వరకు షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న సామూహిక గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధవారం మద్దిపాడు మండలంలోని దొడ్డవరప్పాడు, వెల్లంపల్లి గ్రామాల నందు జరిగినది. ఈ కార్యక్రమంను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి డా.కె.బేబీ రాణి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని వ్యాధి భారీ నుండి తమ పశువులను కాపాడుకోవాలని కోరారు. డా.పద్మావతి, ఉప సంచాలకులు, ఎడిడిఎల్ ఒంగోలు వారు మాట్లాడుతూ, ఈ వ్యాధి వైరస్ వలన వచ్చు ప్రమాధకరమైన వ్యాధి, వ్యాధి సోకిన మగ పశువులలో పని చేసే సామర్థ్యం, ఆడ పశువులలో ఉత్పత్తి సామర్థ్యం, చూడి పశువులలో ఈసుకుపోవడం, చిన్న దూడలు చనిపోవడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.కె.బేబీ రాణి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, డా.పద్మావతి, ఉప సంచాలకులు, ఎడిడిఎల్ ఒంగోలు, డా.సి. మాధవి, పశువైద్యాధికారి, గ్రామ సర్పంచ్ బెజవాడ శ్రీరామమూర్తి, గ్రామ నాయకులు, గ్రామంలోని రైతులు, పశుసంవర్ధక శాఖ మద్దిపాడు సిబ్బంది పాల్గొన్నారు.

## దూబగుంట రైతులకు భూ హక్కు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

కందుకూరు, మేజర్‌న్యూస్: జగనన్న దళిత సంపూర్ణ భూహక్కు పథకం ద్వారా తాసిల్దార్ కార్యాలయములో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి దూబ గుంట గ్రామానికి చెందిన 53 మంది ఎస్సీ రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బ్రహ్మయ్య, డిప్యూటీ తాసిల్దార్ జనార్ధన్, రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం డైరెక్టర్ పాశం కుమారి ,దూబగుంట వైసిపి నాయకులు పల్నాటి చెన్నయ్య , యువ నాయకులు బండి భగత్ సింగ్ బండి వేణు, బండి ప్రసాదు, తుమ్మ వేణు, తుమ్మ రమేష్, మేళం శ్రీరాములు, మిడసల ప్రవీణ్ కుమార్, మేళం నాగేశ్వరరావు , పల్నాటి మాచర్ల, పల్నాటి కేశవరావు పాల్గొన్నారు.



# దయనీయమైన పరిస్థితుల్లో బాపట్ల ఏరియా వైద్యశాల

## సదుపాయాలు లేక అవస్థలు పడుతున్న రోగులు :ఆగ్రహం వ్యక్తం చేసిన వేగేశన, నామన




బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రం బాపట్ల పట్టణం పొట్టి శ్రీరాములు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు లేక రోగులు అవస్థలు పడుతున్నారని బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నరేంద్ర జనసేన పార్టీ సమన్వయకర్త శివన్నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నామన శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామన శివన్నారాయణ మాట్లాడుతూ పేరుకేమో జిల్లా ప్రధాన కేంద్రం. కానీ అభివృద్ధి మాత్రం శూన్యం. మురిపంగానే వందపడకల ఆసుపత్రి. అందుబాటులో లేని ఎస్తీషియా వైద్యులు, ప్రసవానికి వచ్చిన గర్భవతులను గుంటూరుకు వెళ్లాలని అని చెప్తున్నా వైనం. అందుబాటులో లేని ప్రభుత్వ ఆసుపత్రి అంబులెన్స్.ఆసుపత్రి బయట విచ్చలవిడిగా జరుగుతున్న ప్రైవేట్ అంబులెన్స్ లా దందా జరుగుతుంది. గుంటూరు వెళ్లాలంటే అంబులెన్స్ కోసం తీవ్ర అవస్థలు పడుతున్న రోగులు.కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ ని, ట్రామా సెంటర్ ని మరియు సిటీ స్కాన్‌ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఐసీయూ అందుబాటులో లేకుండా అత్యవసర పరిస్థితుల్లో వారికి వైద్యం ఎలా.పార్టీ రంగుల పై ఉన్న శ్రద్ధ సదుపాయాలు కల్పించడంపై పాలకులకు లేదా.ప్రైవేట్ ఆస్పత్రికి ఏదో సొంత పార్టీ ఆస్పత్రి అయినట్లు పార్టీ రంగులు వేయడం ఏంటి అని ప్రశ్నించారు. 2021 డిసెంబర్ నెలలో 500 కోట్లతో అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రి, కళాశాల ను బాపట్లలో నిర్మిస్తామని వర్చ్యుయల్‌గా శంకుస్థాపన జగన్మోహన్ రెడ్డి చేస్తే కోన రఘుపతి 2024 కల్లా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కానీ ఇంకా బేస్మెంట్ స్థాయి కూడా కాలేదన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ బాపట్ల, కర్లపాలెం, పి.వి పాలెం మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, గొట్టిపాటి శ్రీకృష్ణ, హుస్సేన్ బేగ్( దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు కొట్రా మణికంఠ, చిలకల సురేంద్ర, షేక్ సత్తార్, పట్టణ నాయకులు ఆరుమల సుజిత్, కారుమూరి ఆంజనేష్, కామిశెట్టి సాయి, సాయిన రాంబాబు, కాటూరి రత్నకుమార్, నామన శ్యాంకుమార్, సూరినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు అండగా ఉంటాం: దామచర్ల

## చంద్రబాబు దృష్టికి సమస్యలను తీసుకెళ్తాం

## 23వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె, మద్దతు పలికిన టిడిపి, కాంగ్రెస్

## కలెక్టరేట్ ముట్టడికి అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన అంగన్‌వాడీలు

## అంగన్‌వాడీలకు పోలీసులకు మధ్య తోపులాట





ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఉద్యమానికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని మాజీ శాస సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. 23వ రోజు సమ్మెలో భాగంగా బుధవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లావ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో అంగన్‌వాడీలు తరలివచ్చారు. దీంతో కలెక్టరేట్ పరిసర ప్రాంతంలో అంగన్‌వాడీలతో కోలాహాలంగా మారింది. ఈ కార్యక్రమానికి కెవి సుబ్బమ్మ అధ్యక్షత వహించింది. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ గత 23 రోజులుగా మా న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తా ఉంటే ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలు బెదిరింపు జీవోలు ఇస్తా ఉంది 11 డిమాండ్లలో 10 డిమాండ్లు నెరవేర్చమని చెప్తా అన్నారు. మూడు మాత్రమే నెరవేర్చారు మంత్రులు పచ్చి అబద్దాలు ఆడతా ఉన్నారు. దీన్ని మేము ఖండిస్తా ఉన్నాం అలాగే రేపు ఐదో తారీకు నుంచి విధుల్లోకి చేరకపోతే ప్రత్యామ్నాయం చూసుకుంటామని ప్రభుత్వం బెదిరిస్తా ఉంది. ఈ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం అంగన్వాడీలు కూడా ప్రత్యామ్నాయని రేపు మార్చి ఏప్రిల్‌లో చూసుకుంటారు కాబట్టి వెంటనే మా సమస్య పరిష్కారం చేయాలని జిల్లా సెక్రటరీ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల ఆందోళనకు మద్దతు తెలిపిన దామచర్ల మాట్లాడారు. న్యాయమైన అంగన్‌వాడీలకు టిడిపి అండగా ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యలను తీసుకెళ్లామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దతు పలికిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్ మాట్లాడారు. జగన్ సర్కార్ నిర్లక్ష్యం వీడి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కామ్రేడ్ కంకణాల ఆంజనేయులు గారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం తీసుకునేది కార్మిక వ్యవసాయ కార్మిక సంఘం కుటుంబ సభ్యులు పేద ప్రజానీకం మీరు సమ్మె చేస్తా ఉంటే ఇబ్బంది పడతామన్నారు. అయినా మీ న్యాయమైన సమస్యల కోసం ప్రజానీకం అనంతరం ర్యాలీగా ట్రంక్ రోడ్డు మీదగా అద్దంకి బస్టాండ్ దగ్గర ర్యాలీగా వెళ్లి ఇక్కడ మానవహారం చేసి మా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ లీడర్స్ ధనలక్ష్మి శేషమ్మ, క్రాంతి కుమారి, శోభారాణి, అచ్చమాంబ, మున్నా, స్వర్ణ కుమారి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# రేమాండ్స్ షోరూమ్ ప్రారంభించిన టీటీడీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్: కర్నూల్ రోడ్‌లో రేమాండ్స్‌షో రూమ్‌ను బుధవారం టీటీడీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రేమాండ్స్ షోరూం యజమాని పి.ఎస్.అర్ ఆంజనేయులు శిద్దా సుధీర్ కుమార్‌కు పుష్ప గుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఈ షోరూం విని యోగారుల మన్ననలు పొంది దినదాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం షోరూం యజమాని పి.ఎస్.అర్ ఆంజనే యులు శిద్దా సుధీర్‌కుమార్‌కు మెమె ంటో అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేమాండ్స్ సంస్థకు చెందిన మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు బహిరంగసభ స్టేజి నిర్మాణానికి భూమిపూజ

## హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన కనిగిరి ఆర్డీఓ





కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టీడీపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సమర శంఖారావం బహిరంగ సభ వేదిక నిర్మాణానికి మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో గృహాల సమీపంలో పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, టీడీపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టీడీపి శ్రేణులతో కలిసి బుధవారం భూమి పూజ చేశారు. టీడీపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. హెలిపాడ్, బహిరంగ సభ, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను చదును చేశారు. బుధవారం బహిరంగ సభ వేదిక నిర్మాణ కార్యక్రమాలను చేపట్టారు. అలాగే హెలిపాడ్, బహిరంగ సభ వేదిక ప్రాంతాలను కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ పరిశీలించారు. హెలిపాడ్ స్థలాన్ని జిల్లా పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల ప్రక్రియను జాగ్రత్తగా చేయాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల ప్రక్రియను జాగ్రత్తగా చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవాం ఆయన ప్రకాశం భవనంలో వారాంతపు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్లెయిమ్ను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. థర్డ్ జెండర్స్నుక్కు కొరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఓటర్లుగా నమోదు చేయాలని ఆయన చెప్పారు. పి.వి.టి.జి. కు సంబంధించి పి.ఓ.ఐ.టి.డి. శ్రీశైలం వారి నుంచి వివరాలు తెప్పించుకుని ఆప్రాంతాలలో కూడా ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి ఓటర్లుగా నమోదు కాని వారిని గుర్తించి వారిని కూడా ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. జీరో డోర్ నెంబర్లు లేకుండా చూడాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఈ.ఆర్.ఓ.లు, సెక్టార్ ఆఫీసర్స్ కలిసి పరిశీలించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తాము గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను తనకు అందించాలని కలెక్టర్ చెప్పారు. ఈ నెల 10వ తేదీన కలెక్టర్లతో కేంద్ర ఎన్నికల కమిషనర్లు విజయవాడలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నందున జిల్లాలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పూర్తి వివరాలను సమగ్రంగా రూపొందించాలని అధికారులను కలెక్టర్‌ఆదేశించారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతి కుమార్ (వై.ఎస్.ఆర్.సి.పి), స్వరూప్ (టి.డి.పి.), రసూల్ (కాంగ్రెస్), గుర్రం సత్యనారాయణ (బి.జె.పి), రఘురామ్ (సి.పి.ఎం), ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అందరి ఆరోగ్యం జగన్ ప్రభుత్వ ధ్యేయం

### ఆర్ బి ఎస్ కే జిల్లా అధికారి భగీరథ

పొదిలి,మేజర్ న్యూస్ : అందరి ఆరోగ్యం జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఆర్ బి ఎస్ కే జిల్లా అధికారి డాక్టర్ భగీరథ అన్నారు. బుధవారం ఒకటవ సచివాలయంలో జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 400 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యశ్రీ కంటి వెలుగు ద్వారా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, ఏఎన్ఎం విజయ, ఉప్పలపాడు మెడికల్ సిబ్బంది, సిడిపిఓ సుధా మారుతి, వైకాపా జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మద్దుల శ్రీనివాసులు



పొదిలి ,మేజర్ న్యూస్ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఏపీఎస్ సిహెచ్ఇ చైర్మన్ డాక్టర్ హేమచంద్రా రెడ్డిలను బుధవారం బెల్లంకొండ విద్యాసంస్థల డిగ్రీ, ఇంటర్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు కలిసి బొకే స్పందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024 నూతన సంవత్సరం అన్ని విధాలుగా శుభం జరగాలని ఆయన ఆకాంక్షించారు.

# మహిళలకు చైతన్య ప్రదాత సావిత్రిబాయి పూలే

### -ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: మహిళలకు నిత్య చైతన్య ప్రదాత సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశపు మొదటి మహిళ ఉపాధ్యాయురాలే కాకుండా, గొప్ప త్యాగమూర్తి అని ఆమె మహిళల కోసం నిరంతరాయంగా ఎన్నో అవమానాలను సైతం ఎదుర్కొని, మహిళా విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి, మహిళలకు విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేసే విధంగా వారికి ఉన్నత విద్యను అందించడంలో సఫలీకృతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక పామూరు రోడ్డులోని నాల్గవ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంను బుధవారం మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు ప్రారంభించారు.కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, పోతిరెడ్డి రాజాశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉన్నత సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ఆరోగ్య సురక్షా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సంధర్భంగా రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సృజన, రామనబోయిన శ్రీను, ఎస్.రంగనాయకులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: సామాజిక ఉద్యమకారిణి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయిని జ్యోతిబాయ్ పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం మార్కాపురం బీసీ భవన్లో నిర్వహించినాము సావిత్రిబాయి పూలే భారత దేశంలో మహిళా చైతన్యం కోసం మహిళా ఉన్నతి కోసం తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణంలో మహిళలకు అది కూడా బ్రాహ్మణ మహిళలకు విద్యను అభ్యసింపజేశారు. పూలే దంపతులు చిరస్మరణీయులని బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్ కొనియాడారు. ఒక్క బీసీ సామాజిక వర్గానికే కాక 193 సంవత్సరాల క్రితం నుండే అన్ని వర్గాల సామాజిక అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి చరిత్ర కలిగినటువంటి జ్యోతిబాపూలేను గుర్తించినటువంటి విజ్ఞులు భారతదేశంలోనే మొట్టమొదటిగా మహాత్మాభిరుదుతో సత్కరించారు. జయంతి కార్యక్రమంలో బీసీ సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, బీసీ సంఘ అధ్యక్షులు నల్లబోతుల అచ్చయ్య వాల్మీకి, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, కే.శివ ప్రకాష్, నాగం రామకృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, మైనారిటీ విభాగానికి చెందిన సోదరీమణి షేక్ ఆసియా పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు.

# సిఎం జగన్‌మాటనిలబెట్టుకోవాలి

కందుకూరు,మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక సంఘాలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి సిఐటియు నాయకులు సురేష్ బాబు , ఎస్ ఏ గౌస్ మాట్లాడుతూ




మున్సిపల్ కార్మికుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం కార్మిక సంఘాలతో ప్రభుత్వ చర్చలు విఫలమైనందున సమ్మెకు పోవాల్సి వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం సుముఖంగా లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని వారు తెలియజేశారు. మున్సిపల్ కార్మికులు ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోరికలు పోవడం లేదు సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయమంటున్నామని వారు అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మూర్తి, ఏఐటియుసి అధ్యక్షులు మురళి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాను రవణమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పులి నాగేశ్వరరావు, మెండ మహేంద్ర, దార్ల శేషమ్మ, ఎద్దు కొండమ్మ, వద్యముక్కల రవణమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# జీవి ఆంజనేయులు, రాజా నాయుడులను మర్యాదపూర్వకంగా కలిసిన అనిల్





పొదిలి ,మేజర్ న్యూస్ : మాజీ శాసనసభ్యులు, వినుకొండ నియోజక వర్గ టీడీపి ఇన్చార్జి జీవి ఆంజనేయులు, మార్కాపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు దొడ్డపునేని రాజా నాయుడుని బుధవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ పొదిలిలో జరిగిన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరికుంట్ల అనిల్ బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగుల పెన్షన్ పెంచాలి

### - పివి కృష్ణారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పి.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో ఆర్టీసీలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కార్మిక పింఛన్ రూ.2వేలు మాత్రమే వస్తుందని బ్రతకటానికి చాలా కష్టంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వృద్ధాప్య పింఛన్ రూ.3వేలు ఇవ్వాలని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి సూపర్నెంట్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. మున్సిపాలిటీ వారితో మాట్లాడగా పింఛను కొరకు ఆన్లైన్ చేయలేమని మీరు ఉద్యోగులుగా చూపిస్తుందని సమాధానం చెప్పారు ప్రభుత్వం వెంటనే స్పందించి పదవీ విరమణ చేసిన వీరికి న్యాయం చేయాలని పివి కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ ఉద్యోగులు సిహెచ్ నాసరయ్య, ఎస్కే కరీం బాషా, జిజె రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, బిజెపి నాయకులు కంభం వెంకటరమణ, నాగరాజు, ఏవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రి బాయి పూలేకి ఘన నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు గిద్దలూరు పట్టణంలోని పాములపల్లి గేటు వద్ద వున్న సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల కోటయ్య గౌడ్ మాట్లాడుతూ తాడిత పీడిత ప్రజల సంక్షేమం కోసం, సమాజ మార్పు కోసం వారిని చైతన్య పరచడానికి జీవితాంతం కృషి చేసిన ఆదర్శ మూర్తి, సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయి పూలే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవి స్వామికొండయ్య, తొండమల్ల బ్రహ్మయ్య, తుర్పునాటి గోపాల్, జంగాల జమ్మయ్య, గుడిమెల్ల బ్రహ్మయ్య, కొత్తకోట పెద్దిరాజు, పాలకవీటి బాల చెన్నయ్య, మేకల బయన్న, కాయల కోటిలింగా చారి, మౌలాలి, చెన్నబోయిన రామకృష్ణ, శంకర్, బాబు, రమణ, బ్రహ్మం, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**కదిరి కళాశాలలో ....**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, బాలికా విద్య కోసం అహర్నిశలు శ్రమించి కృషిచేసిన సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలను బుధవారం మండలంలోని కిలం వారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశంలో బాలికల్లో విద్యాభ్యాసాన్ని పెంచాలని స్వయంగా పాఠశాలను స్థాపించి బాలికలకు విద్యను అందించిన మహోన్నత సమాజసేవకురాలు సావిత్రిబాయ్ పూలే అని ప్రతిఒక్కరూ సావిత్రిబాయ్ పూలేను ఆదర్శంగా తీసుకుని సమాజంలో బాలికలు మహిళలు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సందర్భం గా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రిబాయ్ పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయు లను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్లస్ కళాశాల అధ్యాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వెలిగండ్లలో ....**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీపీ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. అనంతరం ఆ పాఠశాల పనిచేయుచున్న ఉపాధ్యాయులకు రవణమ్మ మల్లేశ్వరి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దాసు ప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కరాటే డు శిక్షణ కేంద్రం ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని హైదరీ క్లబ్‌లో స్పోర్ట్స్ కరాటే ట్రైనింగ్ సెంటర్‌ను ట్రాఫిక్ డిఎస్పీ విక్రమ్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను కరాటే శిక్షణ ద్వారా భావిపౌరులుగా తీర్చిదిద్దుతున్న కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు అభినందనీయుడని ఆయన కొనియాడారు. సిద్ధార్థ కరాటే డు అసోసియేషన్ ద్వారా ఒంగోలు కు కరాటేని పరిచయం చేసిన నల్లూరి మోహన్ రావు దాదాపు 42 ఏళ్లుగా వేలాదిమందిని గొప్పగొప్ప ఛాంపియన్స్ చేసిన ఘనత ఆయనకే దక్కుందన్నారు. చిన్నారులకు కరాటే నేర్పించి ఆత్మరక్షణ ఎలా పొందాలో నేర్పడం అభినందనీయమని అన్నారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, హైదరి క్లబ్ కార్యదర్శి డాక్టర్ గుండవరపు రాఘవ రావు, వలం పిక్ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావు, ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, మొగిలిదేవ కరాటే మాస్టర్లు వెంకటేశ్వర్లు (కొత్తపట్నం), విజయ లక్ష్మి (హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్), కే.యశ్వంత్, నేషనల్ ప్లేయర్స్‌పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 6.30 నుండి 7.30 వరకు, సాయంత్రం 5.30 నుండి 7గం టల వరకు జరుగుతాయని, బాల బాలి కలు వయసుతో నిమిత్తం లేకుండా హాజరై శిక్షణ పొందాలని కరాటే మాస్టర్ నల్లూరి మోహనరావు తెలిపారు. పూర్తి వివరాల కు 988520 8991, 807470 6061, 98 66288176లను సంప్రదించాలన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందిమళ్ళ నిర్మల మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే 1831 సంవత్సరములో మహారాష్ట్రలోని ఒక గ్రామంలో జనవరి మూడో తేదీన జన్మించారని, తనకు 12వ సంవత్సరంలోనే జ్యోతిరావు పూలేతో వివాహము జరిగింది. గొప్ప సంఘసంస్కర్త, ఆనాడు సొంతంగా పాఠశాలలు స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు చదువు నేర్పారని. అగ్రకులాల వారు వారిని ఎంత గానో బాధించిన పట్టు విడవక పాఠశాలలు స్థాపించి పేద విద్యార్థులకు చదువు నేర్పారని. అంతటి గొప్ప మహిళ జన్మదినాన్ని ఈరోజు



మనం మన మార్టూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నిర్వహిం చుటకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రిటైర్ శారద టీచర్‌ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శారద మాట్లాడుతూ ఈ సందర్భంగా నన్ను సన్మానించినం దుకు తెలుగు మహిళలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు. రమాదేవి ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ బేగం, కమిటీ సభ్యు లు రేణుక, కస్తూరి, శివకుమారి, అరుణ, శారద, రుక్మిణి, మార్టూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరావు, మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ కరీముల్లా, మల్లి తదితరులు పాల్గొన్నారు.

**మహమ్మదాపురంలో ....**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాపురం ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే యొక్క గొప్పతనాన్ని ఆమె బాలిక విద్య కోసం చేసిన వివిధ ప్రయత్నాల గురించి సమావేశంలో చక్కగా వివరించడం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులైన నాగమణి, హిమబిందు, శ్రీదేవి, సుజాతలను పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల పిఎంసి కమిటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, వైస్.శ్రీనివాస రావు, విజయ భాస్కర్ రెడ్డి, శశిభూషణ్, బాలయ్య, దద్దాల శ్రీనివాస్, నారాయణ రెడ్డి, శ్రీనివాస్, మర్రి మోషే, ఎన్.వెంకటేశ్వర్లు, బాషా, సంధాని పాల్గొని మహిళా విద్య ఆవశ్యకతను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లులో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పాదిలి వాస్తువ్యులు బ్రహ్మశ్రీ నూతక్కి శివకృష్ణ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఒంగోలు హౌసింగ్ బోర్డులో ఉన్న బొమ్మరిల్లు బాలబాలికల మధ్య మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. బొమ్మరిల్లు నిర్వాహకురాలు మతి రాజేశ్వరి కాశీమ్‌కి శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున చిరు సత్కారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ, ఇంకొల్లు మధు సూధనాచార్యులు బ్రహ్మశ్రీ, పోతులూరి శివబ్రహ్మ చార్యులు బ్రహ్మశ్రీ పాలెపు వెంకటేశ్వర శర్మ, మాచవరపు నాగాంజనేయులు వంకేశ్వరం గోవింద్ తదితరులు పాల్గొన్నారు. సహకరించిన వారికి శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## కరోనా కిట్లు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా స్థానిక సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంలో కరోనా కిట్లు పంపిణీ చేసారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం సావిత్రి బాయి పూలే విశేషంగా కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి శ్రీనివాసులు, బిజెపి కోకండర్ శ్రీనివాస్ తిప్పలూరి, రాధాకృష్ణమూర్తి, మస్తానయ్య, సుందరశెట్టి ప్రసాద్, చెన్నకేశవులు, రామ కృష్ణ, మాల్యాద్రి, మునగ మాలకొండయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన కార్యక్రమం చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఉమామహేశ్వర రావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది రోజుల నుంచి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల కోసం పోరు బాట పట్టారు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2న యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించడం ఎలాగో పూడి సచివా లయంలో రాష్ట్ర మంత్రి ఉప



సంఘం డాక్టర్ ఆదిమూలపు సురేష్ బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. 13 డిమాండ్లతో కూడిన అర్జీని ప్రభుత్వం ముందు ఉంచడం జరిగింది. న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యేకే దిశగా మరోమారు చర్చలు జరిపి పరిష్కరించాలని లేకుంటే ప్రజలకు మీరే సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసరావు, యూనియన్ నగర కార్యదర్శి యు.కుమారి, టి.విజయమ్మ, కే.బాలకృష్ణ, కే.వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, ఆర్.శ్రీనివాసరావు, కే.ధనలక్ష్మి, కే.రవి కుమార్, కే.సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.